జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
బుధవారం 12-3-2025 www.prajajyothinews.com పేజీలు : 10



# ప్రతి నీటి బొట్టును ఒడిసి పట్టాలి

- వేసవిలో త్రాగునీటి సమస్య తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలి
- త్రాగునీటి సమస్య, ఎల్ఆర్ఎస్ పై పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష
- తమ విధులను అశ్రద్ధచేస్తే చర్యలు తప్పవు
- ఎల్ఆర్ఎస్ ను అందరూ ఉపయోగించుకోవాలి

..యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు

2 లో..



# అక్రమంగా మట్టి తరలిస్తే కఠిన చర్యలు

ప్రజాజ్యోతి ఎఫెక్ట్..

- తవ్వకాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఈఈ కొమ్ము మనోహర్

చౌటుప్పల్ మార్చి 11( ప్రజా జ్యోతి ): చెరువు మట్టి.. ఇటుక బట్టీలకు తరలిపు మట్టి దందా' పై మంగళవారం 'ప్రజా జ్యోతి ' దినపత్రికలో ప్రచురితమై కథనంపై ఇరిగేషన్ ఈఈ కొమ్ము మనోహర్ స్పదించారు. డిఈఈ రాజవర్ధన్ రెడ్డి, ఏఈఈ రాజ్య లక్ష్మి,ఏఈఈ రాఘవేందర్ లతో కలిసి ఈఈ కొమ్ము మనోహర్ కైతపురం చెరువును క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.


ప్రజాజ్యోతి
10 Mar 2025 - Page 1
చెరువు మట్టి...
ఇటుక బట్టీలకు..
- గుట్టు చప్పుడు కాకుండా తవ్వకాలు - అనుమతులు లేకుండా తరలింపు



3 లో..

# గ్రామాలలో ప్రతినెల చివరి వారంలో సివిల్ రైట్స్ డే ను తప్పనిసరిగా నిర్వహించాలి

- ప్రతి మూడు నెలలకోసారి జిల్లా స్థాయి ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేయాలి
- సివిల్ రైట్స్ డే లను మొక్కుబడిగా కాకుండా గ్రామం మధ్యలో నిర్వహించి చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి
- రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

**నల్గొండ మార్చి 11(ప్రజాజ్యోతి ప్రతినిధి):** షెడ్యూల్డ్ కులాలు, తెగల వారిపై దాడుల నివారణ, అంటరానితనం పై అవగాహన కు గ్రామాలలో ప్రతినెల చివరి వారంలో సివిల్ రైట్స్ డే ను తప్పనిసరిగా నిర్వహించాలని, అలాగే ప్రతి మూడు నెలలకోసారి జిల్లా స్థాయి ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు. ఒకరోజు నల్గొండ జిల్లా పర్యటనలో భాగంగా రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అధ్యక్షతన కమిషన్ సభ్యులు కుర్సం నీలాదేవి, రాంబాబు నాయక్,




కొంకతి లక్ష్మీనారాయణ, జిల్లా శంకర్ లు మంగళవారం నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఉన్న ఉదయాదిత్య భవన్లో షెడ్యూల్ కులాలు, తెగల వారిపై దాడులకు సంబంధించిన కేసులు, భూములకు సంబంధించిన సమస్యల పై సమీక్ష నిర్వహించారు. అంతేకాక షెడ్యూల్డ్ కులాలు, తెగల వారికి సంబంధించిన సమస్యలపై ఆయా సంఘాల ప్రతినిధులు తెలిపిన వివరాలను సావధానంగా విన్నారు. దరఖాస్తులను స్వీకరించారు.

మిగతా 10లో...

# ఈ రెండు నిర్ణయాలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మ ధన్యమైంది

- ఏబిసిడి వర్గీకరణ, బీసీ కులగణన పై రేవంత్ రెడ్డి నిర్ణయం యావత్ దేశానికి దిక్సూచి
- ఎమ్మెల్యే మందుల సామేల్

మిగతా 10లో...



# ప్రభుత్వ ఉద్యోగం గురించి భర్తను హత్య చేసిన భార్యను అరెస్ట్ చేసిన పోలీసులు

**నల్గొండ మార్చి 11 (ప్రజా జ్యోతి)**
గత కొద్ది రోజుల క్రితం అహ్మదీ బేగం నివాసం పాతబస్తీ నల్లగొండ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కి వచ్చి తన ఐదవ కుమారుడైన మహమ్మద్ ఖలీల్ హుస్సేన్ వయసు 44 సంవత్సరాలు వృత్తి చర్లగౌరారం జడ్పీహెచ్ఎస్ అటెండర్ విధులు నిర్వహిస్తున్నారు. నివాసము ఉస్మాన్పుర నల్లగొండ నా కొడుకు ఖలీల్ అనుమానాస్పదంగా చనిపోయినాడని అతని మరణములో అతని భార్య పై మాకు అనుమానం ఉన్నదని దరఖాస్తు ఇవ్వగా. కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనైనది. దానిలో భాగంగా నల్లగొండ వన్ టౌన్ ఎస్సై శంకర్ దర్యాప్తు చేపట్టి అదే రోజు శవం పై పంచనామా జరిపి పోస్టుమార్టం జరిపించనైనది. తేదీ 7 3 2025 రోజున పోస్టుమార్టం జరిపిన మెడికల్ ఆఫీసర్ తన మరణము సాధారణమైనది కాదని తలపై మారణాయుదముతో కొట్టుట ద్వారా ముక్కు మూతి బలవంతంగా మూసినందు వలన చనిపోయినట్లు ఉన్నందని ఇచ్చిన నివేదిక ద్వారా ఇట్టి కేసును హత్య కేసుగా భావించి సీఐ వేమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి కేసును విచారణ జరిపి. మృతుడి భార్యను అక్సర్ జహ వయసు 40 సంవత్సరాలు ను అదుపులోనికి తీసుకుని విచారించగా మృతునితో తనకు వివాహం జరిగి ముగ్గురు పిల్లలు కలిగిన తర్వాత కూడా తరుచు చిత్రహింసలు పెట్టుచుండేది అట్టి బాధలకు మృతుడు మతిస్థిమితం కోల్పోవడం జరిగిందని వైద్యం ఇంట్లోనే చేవిస్తూ ఎక్కువ మోతాదులు మందులు వేస్తూ ఉండేది అచేతనంగా మృతుడు పడిపోగా తన భర్త చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగమును




ఆరు నెలల నుండి తనకు గాని లేదా తన పిల్లలకు గాని ఉద్యోగం పొందాలని నిర్ణయించుకొని ఈ ఘాతుకానికి ఒడిగట్టింది. ఉదయము ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఖురాన్ పుస్తకము పెట్టు స్టాండ్ తో మృతునితలపై గట్టిగా కొట్టడం వలన మృతుడు అచేతనంగా పడిపోగామృతుని అన్నదమ్ములు వెళ్లి అడగగా తనే కొట్టినట్టు ఒప్పుకొని ఏం చేసుకుంటారో చేసుకోమని చెప్పినది. తన భర్త ఇంట్లోనే చనిపోగా హాట్ ప్రాబ్లం ఉన్నదని చెప్పి నవ్య హాస్పిటల్ కు తీసుకుపోగా అప్పటికే చనిపోయాడు అని డాక్టర్లు చెప్పినారని శవాన్ని తన ఇంటికి తీసుకొని వెళ్ళినది. నేరస్తురాలని జ్యుడీషియల్ స్టడీ గురించి కోర్ట్ వారి ముందు అదురుపరచనైనది. అని సిఐ ఏమి రెడ్డి రాజశేఖర్ రెడ్డి తెలిపారు.

# ప్రతి నీటి బొట్టును ఒడిసి పట్టాలి

**వేసవిలో త్రాగునీటి సమస్య తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలి**

**త్రాగునీటి సమస్య, ఎల్ఆర్ఎస్ పై పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష**

**తమ విధులను అశ్రద్ధ చేస్తే చర్యలు తప్పవు**

**ఎల్ఆర్ఎస్ ను అందరూ ఉపయోగించుకోవాలి**

**..యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు**

**చౌటుప్పల్ మార్చి 11 ( ప్రజా జ్యోతి)**
వేసవికాలంలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా పటిష్ఠమైన నివారణ చర్యలు చేపట్టాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఎం హనుమంతరావు తెలిపారు. చౌటుప్పల్ మండల పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం పంచాయతీ కార్యదర్శులతో మంచినీటి సరఫరా, ఎల్ఆర్ఎస్ పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బోర్‌వెల్స్, హ్యాండ్ పంప్‌లకు మరమ్మతులు చేపట్టాలన్నారు. మంచినీటి ట్యాంకుల పరిస్థితి, లీకేజీలపై పరిశీలన చేసి ట్యాంకుల మరమ్మతులు, క్లీనింగ్ పనులు చేయించాలని, విధులను నిర్లక్ష్యం చేయొద్దన్నారు. మండలంలోని గ్రామాల వారీగా మంచినీటి సరఫరాపై పంచాయతీ కార్యదర్శులను అరా తీశారు. రానున్న వేసవికాలంలో మంచి నీటి సమస్య తలెత్తకుండా ఇప్పటినుండే ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. గ్రామాలలో ఉన్న మిషన్ భగీరథ నీరు, బోర్లలో ఉన్న నీరు సరిపోకపోతే స్థానికంగా ఉన్న బోర్లను కూడా తీసుకొని మంచినీటి సమస్యను పరిష్కరించాలన్నారు. మంచినీటి సమస్య ఉన్నదగ్గర అవసరమైతే ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలన్నారు. వర్షాకాలంలో వర్షం నీరు వృధా పోకుండా ప్రతి నీటి బొట్టును ఒడిసి పట్టాలన్నారు. ప్రజలు కూడా నీటిని వృధా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని సూచించారు. ప్రభుత్వం తీసుకువచ్చిన ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీమ్ (ఎల్ఆర్ఎస్) ను ఈ నెల 31వరకు ఉపయోగించుకుంటే 25శాతం డిస్కౌంట్ ఉందని, ఈ అవకాశాన్ని అందరూ ఉపయోగించుకునేలా గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు ప్రోత్సహించాలన్నారు. గ్రామాలలో రెవెన్యూ కు కార్యదర్శిలే ప్రధానమని, గ్రామాలలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా కార్యదర్శులు ఎప్పటికప్పుడు



తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గ్రామాలలో మంచినీటి సమస్య, చెత్త, డ్రైనేజీలు, నర్సరీలు, విద్యుత్తు తదితర అన్ని సమస్యలను కార్యదర్శులు ఎప్పటికప్పుడు సమీక్ష చేసి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. త్రాగునీటి సమస్యపై జిల్లా కేంద్రంలో టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేస్తామని కలెక్టర్ తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు ఇతర సిబ్బంది ఇప్పటివరకు ఏ విధంగా పనిచేసినప్పటికీ ఇప్పటినుండి కచ్చితంగా పనిచేయాలని, గ్రామాల్లో అన్ని వార్డులలో తిరిగి సమస్యలను తెలుసుకోవాలని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. మంచిగా పని చేసినవారికి ప్రజలలో గుర్తింపు ఉంటుందన్నారు. తన బాధ్యతలను ఎవరు విస్మరించిన చూస్తూ ఊరుకోమని, వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ హనుమంతరావు తెలిపారు. డివిజన్ స్థాయిలో ఆర్డీవో, మండల స్థాయిలో తహసిల్దార్లు తరచుగా రివ్యూలు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో ఆర్డిఓ శేఖర్ రెడ్డి, డీఈ దీన్ దయాల్, తహసీల్దార్ హరికృష్ణ, ఎంపిడిఓ సందీప్ కుమార్, ఏఈవో ముత్యాల నాగరాజు, ఎంపీవో అంజిరెడ్డి, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఎండిపోయిన పంట పొలాలు పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



**రామన్నపేట మార్చి 11 ప్రజా జ్యోతి**
రామన్నపేట మండల కేంద్రంలోని కొమ్మాయిగూడెం గ్రామం లో ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇది కాలం తెచ్చిన కరువు కాదు. కాంగ్రెస్ తెచ్చిన కరువు. పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి. రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి బాధ్యత లేదు. సాగు నీరు అందక పచ్చని పంట పొలాలు కండ్ల ముందే ఎండిపోయి రైతన్న తల్లడిల్లుతుంటే మొద్దు నిద్ర పోతున్నది కాంగ్రెస్ సర్కార్. కాంగ్రెస్ అవగాహన రాహిత్యంతోనే ఎండిపోతున్న పంటలు. రైతులు కష్టపడి పంటలు పండిస్తుంటే సాగునీళ్లు లేక, కరెంటు లేక రైతుల పొలాలు ఎండుతున్నాయి, పశువులకు మేతగా మారుతున్నాయి, రాష్ట్రంలో అనేక సమస్యలతో రైతులు సతమతం అవుతున్నారు. కండ్ల ముందే ఎండి పోతున్న పంట పొలాలను రైతులు కాపాడు కోలేక దిక్కుతోచని స్థితిలో ఉన్నారని తెలిపారు. బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో పాడి పంటలతో సంతోషంగా ఉన్న రాష్ట్రాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం బీడు భూములుగా మార్చిందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రైతులు తమ పంటలను తామే,కాల్చుకునే పరిస్థితులు నెలకొన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎండిపోయిన పంట పొలాలకు ఎకరానికి 60 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ 2 లక్షలు వరకు చేశామని అంటున్నారు. కానీ ఇంతవరకు సగం మంది రైతులకు కూడా రుణమాఫీ కాలేదు. రైతు భరోసా 15 వేలు అని 12 వేలకు కుదించి దానిని 3 ఎకరాల వరకు వేశామని పుగల్భాలు పలకడం తప్ప రైతులకు పూర్తి స్థాయిలో రైతు భరోసా అందడం లేదు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతులకు నష్టపరిహారం ఇచ్చి రైతాంగాన్ని ఆదుకోవాలి అని డిమాండ్ చేశారు.

## అమ్మ ఆదర్శ పాఠశాల నిధులు దుర్వినియోగంపై విచారణ

**చైర్మన్, హెచ్ఎం తీర్మానం మేరకు నిధులు డ్రా ఎలా...?**

**నాంపల్లి,మార్చి,11(ప్రజా జ్యోతి):**



మండలంలోని చిట్టెంపహాడ్ ప్రాథమిక పాఠశాలకు మంజూరైన అమ్మ ఆదర్శ పాఠశాల నిధులు దుర్వినియోగం అయినాయని అందిన ఫిర్యాదు పై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నాంపల్లి ప్రత్యేక అధికారి శ్రీనివాస్ మంగళవారం చిట్టెంపహాడ్ పాఠశాలలో విచారణ చేపట్టారు. పాఠశాలకు మైనర్ మరమ్మతులు, మూత్రశాలల నిర్మాణం, మంచినీటి సదుపాయం కోసం, ఎలక్ట్రిసిటీ పనుల కోసం ఆరు లక్షల 50 వేల రూపాయలు అమ్మ ఆదర్శ పాఠశాల నిధులు మంజూరు కావడం జరిగింది. పాఠశాలకు చేయవలసిన ఎలక్ట్రిసిటీ పనులు చేయలేదని, మంచినీటి వసతి కల్పించవలసి ఉండగా పాత ట్యాంకుకు నల్ల కనెక్షన్లు ఇచ్చినట్లు, మోటర్ బిగించకుండా ఇటీవలనే ఎలాంటి కరెంట్ కనెక్షన్, పైప్ లైన్ కనెక్షన్ లేకుండా వాటర్ ట్యాంకులో ఒక పాత మోటర్ వేసి ఉంచినట్లు ప్రత్యేక అధికారి గుర్తించారు. మూత్రశాలలు నిర్మించవలసి ఉండగా నిర్మించకుండానే సగం పనులు చేసి పనులు పూర్తయినట్లుగా రిపోర్టు ఇవ్వటం ఏమిటని, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అంటే విద్యార్థుల తల్లిదండ్రులు కూడా ఉంటారు. కేవలం చైర్మన్, హెచ్ఎం తీర్మానం మేరకే నిధులు ఎలా డ్రా చేస్తారని గ్రామస్తులు అధికారులను నిలదీశారు. ఎం బి నమోదు చేసిన పనులపై పూర్తిస్థాయిలో సమగ్ర విచారణ చేపట్టి నిజనిర్ధారణ చేయాలని, పాఠశాలకు ప్రహరీ నిర్మాణం చేయాలని, మూత్రశాలల నిర్మాణం చేపట్టాలని ప్రజలు అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి మేరి స్వర్ణకుమారి, మండల పంచాయతీ అధికారి ఝాన్సీ, పంచాయతీ కార్యదర్శి శివ కుమార్, మండల పరిషత్ కార్యాలయం జూనియర్ అసిస్టెంట్ ప్రవీణ్, బుషిపాక ఏడుకొండలు, గిరి స్వామి, బచ్చునబోయిన శ్రీశైలం, పందుల బిక్షం, అబ్బునబోయిన సైదులు, బుషిపాక నరేష్, కృష్ణ ఉగ్గపల్లి శ్రీను, వజ్జ వెంకట్ రెడ్డి, నరసింహ, రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ కేసులు క్లియర్ చేయాలి

-ఫోక్సో, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేయాలి

- నేర నియంత్రణలో భాగంగా అన్ని ప్రాంతాలలో సిసిటివి కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలి

-ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి పోలీస్ అధికారులు,సిబ్బంది పని




జిల్లా యస్.పి శరత్ చంద్ర పవార్

**నల్గొండ మార్చి 11(ప్రజా జ్యోతి):**జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీసు అధికారులతో నిర్వహించిన నెలవారి నేర సమీక్షా సమావేశంలో పెండింగ్ కేసులు లేకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని,పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులలో గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల గురించి అడిగి, గ్రేవ్ నాన్ గ్రేవ్ కేసులలో ఇన్వెస్టిగేషన్ చేసేటప్పుడు ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ తో పూర్తి పారదర్శకంగా చేయాలి అన్నారు. కేసు నమోదు నుండి చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్ని కూలంకుషంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలి అన్నారు. ఫోక్సో, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలని అన్నారు. ప్రతి అధికారికి పూర్తి ఇన్వెస్టిగేషన్, స్టేషన్ మేనేజ్మెంట్ తెలిసి ఉండాలని సూచించారు. అవసరమైతే సంబంధిత న్యాయమూర్తులను స్వయంగా కలిసి కేసుల పరిష్కారానికి మరింత చొరవ చూపాలని సూచించారు. దీర్ఘకాలంగా పెండింగులో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని,పెండింగ్ కేసుల విషయంలో నిరంతర పర్యవేక్షణ ఉంటుందని, కొత్త కేసులతో పాటు చాలా కాలంగా పెండింగ్ కేసులను ఎప్పటికప్పుడు సమీక్షించడం ద్వారా కేసుల సంఖ్య తగ్గించే దిశగా అన్ని స్థాయిల అధికారులు పని చేయాలన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సంవర్ధవంతమైన సేవలు అందజేస్తు సత్వర న్యాయం చేసేలా కృషి చేయాలని అన్నారు. కమ్యునిటీ పోలిసింగ్ ద్వారా గ్రామాలలో సిసిటీవి లు ఏర్పాటుకు కృషి చేయాలని,నేర నియంత్రణతో పాటు, జరిగిన నేరాలను చేదించడంలో ఉపయోగపడే సిసి కెమెరాల ప్రాధాన్యతను ప్రజలకు వివరిస్తూ, స్వచ్ఛందంగా వారి గ్రామలలో, ప్రధాన కూడళ్లలో, సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా ప్రోత్సహించాలన్నారు. హైవేలు, ప్రధాన కూడళ్లలో, పార్కింగ్ ప్రాంతాలలో, పెట్రోల్ పంపులు, ధాబాల ఎంట్రీ, ఎగ్జిట్ లలో హై రెజల్యూషన్ గల సి.సి. కెమెరాలను ఏర్పాటు చేసుకునేల సంభందిత యజమానులకు తెలియజేయాలని ఎస్.హెచ్.ఒ. లకు సూచనలు చేశారు. వివిధ రకాల ఆన్లైన్ మోసాలు, డయల్ 100 వాటి వినియోగంపై విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రమాదాలు జరగకుండా ప్రతీ రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ లు నిర్వహించాలని అన్నారు. జిల్లాలో దొంగతనాలు జరగకుండా పగలు,రాత్రి సమయాల్లో పెట్రోలింగ్ లు చేస్తూ ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలని పాత నేరస్థుల కదలికలపై నిఘా పెడుతూ విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. అసాంఘిక కార్యకలాపాలు గంజాయి, జూదం,అక్రమ ఇసుక పి.డి.యస్ రవాణా లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించి పటిష్టమైన చర్యలు తీసుకోని నియంత్రించాలని అన్నారు.ఈ సమావేశంలో ఏఎస్పి మౌనిక ఐపీఎస్,యస్.బి డియస్పి రమేష్, డిటిసి డీఎస్పీ విఠల్ రెడ్డి,నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి,మిర్యాలగూడ డివైస్పీ రాజశేఖర రాజు, డిసిఆర్బి డీఎస్పీ సైదా,సి.ఐ లు మరియు యస్.ఐ లు పాల్గొన్నారు.

# ప్రణయ్ హత్య కేసులో న్యాయ గెలిచింది

**నల్గొండ జిల్లా కోర్టు తీర్పునుస్వాగతిస్తున్నాం**

**కుల దురహంకారులకులికనువిప్పు కలగాలికెవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యుడు దండు రవి**



**నార్కట్ పల్లి, మార్చి 11 ( ప్రజా జ్యోతి):** 2018 సం.లో కోటి రూపాయలు సుపారీ ఇచ్చి మారుతిరావు అత్యంత కిరాతకంగా ప్రణయ్ ను హత్యగావించాడు. పెరుమాండ్ల ప్రణయ్ హత్య కేసులో నల్గొండ జిల్లా కోర్టు ఒకరికి ఉరిశిక్ష మరో ఆరుగురికి జీవిత ఖైదు శిక్ష విధిస్తూ ఇచ్చిన తీర్పును కులవక్ష వ్యతిరేక పోరాట సంఘం స్వాగతిస్తుందిఈ తీర్పుతో కుల దురహంకారులకు కనువిప్పు కలగాలని న్యాయం గెలిచిందని కేవీపీఎస్ జిల్లా కమిటీ సభ్యుడు దండు రవి అన్నారు.సోమవారం నల్గొండ జిల్లా కోర్టు ప్రణయ్ హత్య కేసులో ఇచ్చిన తీర్పు సందర్భంగా మాట్లాడుతు 2018లో వైశ్య కులానికి సంబంధించిన అమృతను కులాంతర వివాహం చేసుకున్నాడనే పేరిట పెరుమాండ్ల ప్రణయ్ అనే దళిత యువకుడిని అత్యంత కిరాతకంగా కోటి రూపాయలు ఇచ్చి హత్యగావింపజేసిన మారుతి రావు 2020లో ఆత్మహత్య చేసుకున్నాడని మిగిలిన ఏడుగురు నిందితులలో ఏ2 శర్మకు ఉరిశిక్షతోపాటు మరో ఆరుగురికి జీవిత ఖైదు విధించి ఇచ్చిన తీర్పును కెవిపిఎస్ సంపూర్ణంగా స్వాగతిస్తుందన్నారు.ఈ తీర్పు తర్వాత ప్రణయ్ కుటుంబానికి అమృత బాలస్వామికి పూర్తిస్థాయి రక్షణ కల్పించాలని కోరారు రాష్ట్రంలో 128 కుల దృహంకార హత్యలు జరిగాయన్నారు నల్గొండ జిల్లా కోర్టు ఇచ్చిన తీర్పు మిగిలిన చోట జరిగిన కుల దురహంకారులకు కనువిప్పు కలగాలన్నారు కుల దురహంకారులను పౌర సమాజం ప్రజా సంఘాలు రాజకీయ పార్టీలు తీవ్రంగా ఖండించాలన్నారు నాడు మారుతిరావుకు మద్దతుగా అండగా నల్గొండలో ప్రదర్శన చేసిన మతోన్మాదుల వైఖరి ని ఖండించాలన్నారు జిల్లాలో మరో కుల దురహంకార హత్య జరగకుండా చూడాలని కోరారు. ఈ పోరాటంలో మొదటి నుంచి కులవక్ష వ్యతిరేక పోరాట సంఘం నాడు ప్రణయ్ డెడ్ బాడీతో సుమారు 24 గంటలపాటు పోరాటంలో ప్రముఖంగా నిలబడిందన్నారు.ఈ పోరాటంలో న్యాయం వైపు బాధితుల తరపున నిలబడ్డ న్యాయవాదులకు,పోలీసులకు మీడియాకు,కేవీపీఎస్ తో పాటు పోరాటంలో నిలబడ్డ సామాజిక సంఘాలకు కెవిపిఎస్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తుందన్నారు.

## మార్కెట్ కమిటీ గ్రామపంచాయతీ టాక్స్ చెల్లింపు




**నిడమనూరు, మార్చి11 (ప్రజాజ్యోతి):** నిడమనూరు మండల కేంద్రంలోని నిడమనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ సంబంధించి గ్రామ పంచాయతీకి ఉన్న పెండింగ్ ట్రాక్స్ ను చెల్లించినట్లు నిడమనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం మంగళవారం తెలిపారు. నిడమనూరు పంచాయతీ కార్యదర్శి నర్సింహకు రూ. 1,23,436 చెక్కును అందజేసినట్లు పేర్కొన్నారు.ఎ

## తోటి జర్నలిస్టు కుటుంబానికి ఆర్థిక సాయం

**రామన్నపేట మార్చి 11 ప్రజా జ్యోతి**

రామన్నపేట మండల ప్రజాపక్షం రిపోర్టర్, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు ఎండీ గౌస్ ఇటీవల గుండెపోటుతో హఠాన్మరణం చెందారు. వారి కుటుంబాన్ని మండల జర్నలిస్టులు పరామర్శించి రామన్నపేట ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో 20 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు ఏటెల్లి శ్రీనివాస్, గౌరవ సలహాదారులు ఎండి ఇబ్రహీం, కణుతాల శశిధర్ రెడ్డి, అధ్యక్షులు కుకుడాల మహేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కొండ మల్లేశం గౌడ్, కోశాధికారి బత్తుల గణేష్, ఉపాధ్యక్షులు బోయపల్లి యాదయ్య, అప్పం చెన్నకేశ్వర్, సహాయ కార్యదర్శి మీర్జా అర్షద్ బేగ్, ముత్యాల రమేష్, సంయుక్త కార్యదర్శి మద్దెగళ్ళ నరసింహా, నడిగోటి నగేష్, కమిటీ ఆర్గనైజర్ తెలుసూరి మల్లేష్, కార్యవర్గ సభ్యులు ఎండి తకియొద్దీన్, లవణం ఉపేందర్, లవణం చంద్రశేఖర్, నడిగోటి కృష్ణ, నాగటి యాదయ్య, ఎండి నజీమ్, మాంద్ర సత్యనారాయణ, బొడ్డు పరశురాం పాల్గొన్నారు.

## అక్రమంగా మట్టి తరలిస్తే చర్యలు

**- తవ్వకాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఈఈ కొమ్ము మనోహర్**



**చౌటుప్పల్ మార్చి 11( ప్రజా జ్యోతి):** చెరువు మట్టి.. ఇటుక బట్టీలకు తరలిపు మట్టి దందా' పై మంగళవారం 'ప్రజా జ్యోతి ' దినపత్రికలో ప్రచురితమై కథనంపై ఇరిగేషన్ ఈఈ కొమ్ము మనోహర్ స్పదించారు. డిఈఈ రాజవర్ధన్ రెడ్డి, ఏఈఈ రాజ్య లక్ష్మి,ఏఈఈ రాఘవేందర్ లతో కలిసి ఈఈ కొమ్ము మనోహర్ కైతపురం చెరువును క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. చెరువు మట్టిని డంప్ చేసిన ప్రాంతాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఈఈ కొమ్ము మనోహర్ మాట్లాడుతూ అనుమతి లేకుండా మట్టిని అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అక్రమంగా మట్టి దందా చేస్తే ఎంతటివారైనా చర్యలు తప్పవని స్పష్టం చేశారు.డంపు చేసిన చెరువు మట్టిని సీజ్ చేసి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆదేశించారు.మట్టి తవ్వకాలపై విచారణ జరిపి నివేదికను అందజేయాలని డీఈఈ రాజా వర్ధన్ రెడ్డికి ఆయన సూచించారు.

# తడకమళ్ల లో ప్రభుత్వ భవనాలను వెంటనే పూర్తిచేయ్యాలి

**- స్థానిక సంస్థలకు వెంటనే ఎన్నికలు నిర్వహించాలి**

**- సిపిఎం మండల కార్యదర్శి రవినాయక్**

**మిర్యాలగూడ, మార్చి 11,( ప్రజాజ్యోతి):** మిర్యాలగూడ మండలం తడకమళ్ల గ్రామం లో అసంపూర్తిగాఉన్నటువంటి ఎస్సీ కమ్యూనిటీ హాల్, గ్రామ పంచాయతీ భవనం, హెల్త్ సెంటర్ భవనాలను వెంటనే పూర్తి చెసి ప్రజలకు అందుబాటు లోకి తేవాలని సిపిఎం మండల కార్యదర్శి రవినాయక్ డిమాండ్ చేశారు.మంగళవారం సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రజాపోరు లో భాగంగా గత రెండు రోజుల నుండి తడకమళ్ల గ్రామం లో సర్వే నిర్వహించడం జరిగింద న్నారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యల అధ్యయనం తో పాటు, అసంపూర్ణంగా ఉన్న భవనాలను సిపిఎం సర్వే బృందం పరిశీలించండం జరిగిందన్నారు. ప్రభుత్వ భవనాలను స్లాబ్ వరకే నిర్మించి వదిలివేశారని దీని వలన ఏ ఉద్దేశం కోసం అయితే నిర్మాణం జరిగిందో అది నెరవేరక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. గ్రామ పంచాయతీ భవనం, హెల్త్ సెంటర్ లు అద్దె భవనాలలో నిర్వహించడం వలన గ్రామ ప్రజలకు ఇబ్బంది గా మారుతుందని తెలిపారు, ఎస్సీ కమ్యూనిటీ భవనం చాలా సంవత్సరాల నుండి నిర్మాణం ఆగిపోయిందని దీని వలన ఇప్పటి వరకు పెట్టిన ప్రజాధనం అంత వృధా అవుతుందని తెలిపారు. తక్షణమే అధికారులు గ్రామం లో



పర్యటించి భవనాల నిర్మాణం వెంటనే పూర్తి చెయ్యాలని వారు డిమాండ్ చేశారు. అదే విధంగా గ్రామం లో చాలా వీధులల్లో సీసీ రోడ్ల నిర్మాణం లేదని చాలా వరకు రోడ్లన్నీ గుంతల పడి ఉన్నాయని ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామాలు అభివృద్ధి కి నోచుకోక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. తక్షణమే స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించి గ్రామ అభివృద్ధి కి పాటు పడాలని వారు ప్రభుత్వా న్ని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు జిల్లా నగేష్,చినగాని సైదమ్మ, మాజీ సర్పంచ్ వెంకటయ్య, శాఖ కార్యద ర్శిలు పంగా అశోక్, జిల్లోజు శీను , లపంగి వెంకటయ్య, సైదులు, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# బాలికలను చదివించాలి,రక్షించాలి

**-మహిళా సాధికారత జిల్లా కోఆర్డినేటర్ ఎం.చైతన్య**

**చివ్వెంల మార్చి 11(ప్రజా జ్యోతి):** బాలికలను చదివించాలని వారి రక్షణ కోసం మరింత జాగ్రత్త వహించాలని మహిళా సాధికార త జిల్లా కోఆర్డినేటర్ ఎం చైతన్య అన్నారు.మంగళవారం చివ్వెంల మండలం వట్టికంపాడులో మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో భేటీ బచ్చావో భేటీ పడవో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా చైతన్య మాట్లాడుతూ పిల్లలు పై సోషల్ మీడియా వలన జరిగి నష్టాలు గురించి తెలియజేయడం జరిగింది, చదువుకోవడం వలన కలిగే ప్రయోజనం,సేఫ్ టచ్ అన్ సేఫ్ టచ్ గురించి సోదాహరణగా వివరించడం జరిగింది.టోల్ ఫ్రీ చైల్డ్ లైన్ నెంబర్ 1098 ద్వారా 18 సంవత్సరాల లోపు పిల్లలు పని లోపెట్టుకోవడం,అక్రమ రవాణా,చైల్డ్ మ్యారేజ్,సఖి సెంటర్ ద్వారా 181ద్వారా మహిళా కు కలిగే ఇబ్బంది గురించి 5 రకాలసర్వీస్ గురించి,104567 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా వయో వృద్ధులు కు కలిగే ఇబ్బంది గురించి,వివిధ రకాల యాక్ట్ గురించి చెప్పడం జరిగింది.మహిళా సాధికరిత కేంద్రం భేటీ బచావో బాలికను రక్షిద్దాం - భేటీ పడవో బాలికలను చదివిద్దాం వాటితో పాటు మహిళా సమస్య మీద మహిళా కు వివిధ రకాల కేంద్రం ప్రభుత్వం మరియు తెలంగాణ ప్రభుత్వం



ద్వారా లభించు ఫైనాన్సియల్ స్కీం గురించి వీటి పాటు మహిళా మీదా పని ప్రదేశం జరిగే ప్రయివేట్,ప్రభుత్వం రంగాలలో లైంగిక వేధింపు గురించి తెలిపారు,ఈకార్యక్రమం లో భాగం గా 9,10 వ తరగతి బాలికల భేటీ బచావో భేటీ పడవో లోగో కలిగిన ఫ్లాంక్స్ (స్టడీ పాడ్స్ )పాటు 9 వ తరగతి బాలికల శాంటరీ పాడ్స్ అందించడం జరిగింది.ఈ కార్యక్రమం లో మహిళా సాధికరిత డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ ఎం చైతన్య తో జెండర్ స్పెషలిస్ట్ జే.రేవతి వినోద్,అసిస్టెంట్ అకౌంటెంట్ ఎం.క్రాంతి కుమార్ ప్రధానోపాధ్యాయుడు జే శ్రీనివాస్,ఉపాధ్యాయలు బృందం పాల్గొన్నారు.

## ఉదయ సముద్రం ప్రాజెక్టుతో చుట్టుపక్కల గ్రామాలు సస్యశ్యామలం: కాంగ్రెస్ నాయకులు

**చిట్యాల మార్చి 11(ప్రజా జ్యోతి):**
చిట్యాల మండలం నేరడ గ్రామంలో ఉదయ సముద్రం ప్రాజెక్టు కాలువ నుండి మోటార్ల ఏర్పాటు చేసి గ్రామంలోని సవటకుంట నింపడానికి మోటార్లను ప్రారంభం చేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దుబ్బాక నరసింహారెడ్డి,ఎన్నారై దుబ్బాక అమరేందర్ రెడ్డి అనంతరం మాట్లాడుతూ ఎన్నో ఏండ్ల కలగా మిగిలిపోయిన ఉదయ సముద్రం ప్రాజెక్టు ఆరోజు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ప్రాజెక్టు శంకుస్థాపన చేసిన ఇప్పటివరకు పూర్తి కాలేదు మళ్ళీ కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి వచ్చాక ప్రాజెక్టు పూర్తి చేసి ప్రారంభించడం జరిగింది. ఈ ప్రాజెక్టు ద్వారా దాదాపు చుట్టుపక్కల ఉన్న మండలాలు గ్రామాలు సస్యశ్యామలం కానున్నాయి. రైతులు ఎంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు.ముఖ్యంగా ఉదయ సముద్రము ద్వారా నేరడ గ్రామంలో నీటి ఎద్దడి పోతుంది.ప్రతి ఎకరాకు నీళ్లు అందుతాయని తెలిపారు. కార్యక్రమంలో దుబ్బాక రజనీకాంత్



రెడ్డి దుబ్బాక వెంకటరెడ్డి,శిరబోయిన కృష్ణయ్య, దుబ్బాక వెంకటరెడ్డి,శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలమర్రిలో కొనసాగుతున్న అధ్యయన బ్రహ్మోత్సవాలు



**సూర్యాపేట రూరల్,మార్చి 11(ప్రజాజ్యోతి):** మున్సిపాలిటీ పరిధిలోని పిల్లలమర్రి శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో 121వ అధ్యయన బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం ఉదయం మరియు సాయంత్రం యాగ్నికిలు మరింగంటి వరదా చార్యులు ప్రబంధ సేవాకలం నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఆలయ చైర్మన్ గుకంటి రాజబాబు రెడ్డి మాట్లాడుతూ పిల్లలమర్రి చెన్నకేశవ స్వామి ఆలయంలో సోమవారం నుండి అధ్యయన బ్రహ్మోత్సవాలు ప్రారంభం కావటం జరిగింది అన్నారు.ఆరు రోజుల పాటు విశేష పూజా కార్యక్రమాలు ఉంటాయని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించాలని కోరారు.గురువారం మధ్యానం గరుడ ముద్ద కార్యక్రమం ఉంటుందని రాత్రికి ఎదురు కోలు అనంతరం కళ్యాణం జరుగుతుందని తెలిపారు.వివాహం సంతానం ఆరోగ్యం కోసం భక్తులు గరుడ ప్రసాదం స్వీకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ముడుంబై రఘువరన్ ఆచార్యులు,దరూరి రాఘవా చార్యులు,చింతడ రామానుజ చార్యులు,ఆలయ ధర్మకర్త ఉమ్మెంతల హరిప్రసాద్,వైస్ చైర్మన్ మంగపండ్ల మల్లికార్జున్,కందకట్ల రాంబాబు,బంగారి కృష్ణయ్య,కోనేటి కృష్ణ,చెరుకుపల్లి రాజు,బంగారి సైదమ్మా మల్లయ్య,గంపల శంకర్,అంకం భిక్షం తదితర భక్తులు పాల్గొన్నారు.

# ఆధునిక విద్య ప్రతి విద్యార్థికి అవసరం

**మోడల్ స్కూల్ లో ప్రధాన మంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా(పీఎం శ్రీ) కార్యక్రమం**

**ప్రిన్సిపల్ డా.జె.ప్రసన్న కుమారి**




**గరిడేపల్లి,మార్చి 10(ప్రజా జ్యోతి):**
ఆధునిక విద్య ప్రతి విద్యార్థికి అవసరమని గడ్డిపల్లి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ జె.ప్రసన్న కుమారి అన్నారు.మంగళ వారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం గడ్డిపల్లి మోడల్ స్కూల్ వారు దండెం రవికుమార్ ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా(పీఎం శ్రీ) కార్యక్రమంలో భాగంగా ఇమాం పేట మోడల్ స్కూల్ ని సందర్శించారు.ఆ స్కూల్ లో చేపట్టినటువంటి వినూత్న పద్ధతులను,కంప్యూటర్ ల్యాబ్,ఆటల్ టింకరింగ్,సైన్స్, బ్యూటీ అండ్ వెల్నెస్ ల్యాబ్స్ లను,త్రాగునీటి సంరక్షణ,హం రేడియో కార్యక్రమాలు మొదలగు అంశాల గురించి అక్కడి పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థులతో మాట్లాడి తెలుసుకున్నామన్నారు.ఈ కార్యక్రమంతో రెండు పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థుల మధ్య స్నేహశీలి వాతావరణం,విద్యార్థులు నేర్చుకోగలిగారన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా,జె.ప్రసన్న కుమారి,డి. నాగరాజు,బి.శ్రావణ్ కుమార్, డి.విష్ణువర్ధన్ మరియు ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మునగాల మండల సమాచార హక్కు వికాస సమితి అధ్యక్షుడు ఎన్నిక.



**మునగాల మార్చి 11 (ప్రజా జ్యోతి):**-సమాచార హక్కు వికాస సమితి మునగాల మండల అధ్యక్షునిగా ముకుందాపురం గ్రామానికి చెందిన ముక్కుల సైదిరెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సూర్యాపేట జిల్లా అధ్యక్షులు గుంటకండ్ల ముకుంద రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం 2005 ద్వారా ప్రజలకు సేవ చేయడానికి తగినంత సమయం కేటాయించాలని సమితి ఆశయాలను ముందుకు తీసుకువెళ్లడంలో తన వంతు బాధ్యతను నిర్వహిస్తూ సమితి నియమ నిబంధనలకు లోబడి వ్యవస్థాపక అధ్యక్షుడు ఆదేశాలకు కట్టుబడి కమిటీ నిర్ణయాల ప్రకారం నడుచుకోవాలని ప్రజలందరికీ మేలు కోసం కృషి చేయాలని కోరుతూ వీరికి నియమించడం జరిగిందని ఆయన అన్నారు.

# గుర్తుతెలియని వాహనం ఢీకొని వృద్ధుడు మృతి



**దామరచర్ల, మార్చి 11,( ప్రజాజ్యోతి ):** మండలంలోని కొండ్రాపోల్ గ్రామంలో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వాహనం ఢీకొని కుంకునూరి నరసింహారావు (70) మృతి చెందిన సంఘటన జరిగింది. వాడపల్లి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం తెల్లవారుజామున వాకింగ్ కోసమని అద్దంకి - నార్కట్ పల్లి రహదారిపై నడుచుకుంటూ వెళ్తుండగా మిర్యాలగూడ నుండి గుంటూరు వైపు వెళ్తున్న గుర్తుతెలియని వాహనం బలంగా ఢీకొట్టడంతో నడుము తలకు తీవ్ర గాయాలయ్యి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి భార్య నాగమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. వాహనం గుర్తింపు కోసం రెండు స్పెషల్ టీం లను ఏర్పాటు చేసి అందుబాటులో ఉన్న సిసి ఫుటేజ్ ను తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు.

# సామాజిక న్యాయం కాంగ్రెస్ కే సాధ్యం

## 4 ఎమ్మెల్సీ లు బలహీన వర్గాలకు కేటాయించడమే నిదర్శనం

## - మండల పార్టీ అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్




**దామరచర్ల, మార్చి 11,( ప్రజాజ్యోతి):** నాలుగు ఎమ్మెల్సీలలో ఎస్సీ ఎస్టీ బీసీ సామాజిక వర్గాలకు కేటాయించి సామాజిక న్యాయం కాంగ్రెస్ కే సాధ్యమని నిరూపించారన్నారు దామరచర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్. మంగళవారం స్థానికంగా ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మాటల పార్టీ కాదు చేతల పార్టీ అని నిరూపించారు అన్నారు. పనిచేసే ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని మరోసారి రుజువు చేశారన్నారు. పార్టీ అధికారంలో లేకపోయినా ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుతూ, అర్ధరాత్రి తలుపు కొట్టిన తన వంతు సహాయ సహకారాలు అందించిన దామరచర్ల మండలానికి చెందిన గిరిజన నేత జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ ఎమ్మెల్సీ పదవి కేటాయించటం పార్టీ సమోచిత నిర్ణయం తీసుకుందని, పార్టీ పెద్దలు కుందూరు జానారెడ్డి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, జిల్లా మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎంపీ రఘువీర్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే బిఎల్ఆర్ లకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థి దశ నుండి నేటి వరకు పార్టీ ఎదుగుదలకు శంకర్ నాయక్ చేసిన కృషి హర్షనీయమన్నారు. ఇది ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్తకు మార్గదర్శకం అన్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు సముచితమైన స్థానం లభిస్తుంది అనటానికి ఇది నిదర్శనం అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ చేపడుతున్న పథకాలను గడపగడపకు తీసుకుపోయి సమిష్టిగా కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపునకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పగిడి జీడయ్య యాదవ్, ఎస్సీ సెల్ జిల్లా నాయకులు కొమ్ము దాసు, కల్లేపల్లి తాజా మాజీ సర్పంచ్ మాలోతు జనార్ధన్ నాయక్, తాళ్లపల్లి విజయ్, బత్తుల శ్రీనివాస్, ఆలంపల్లి వసంత్ కుమార్, సోషల్ మీడియా కో కన్వీనర్ ఎండి సద్దాం, మైనార్టీ అధ్యక్షుడు సయ్యద్ ఖాదర్, సీనియర్ నాయకులు బత్తిని వెంకటేశ్వర్లు, సందాల శంబయ్య, అల్లం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీలు 100 రోజుల పని దినాలు సద్వినియోగం చేసుకోవాలి



**నడిగూడెం, మార్చి 11, ప్రజా జ్యోతి:**ప్రతి ఉపాధి కూలీ వందరోజుల పని దినాలను సద్వినియోగం చేసుకోవాలని పంచాయతీ కార్యదర్శి ఎలక ఉమారాణి అన్నారు. మంగళవారం నడిగూడెం మండల కేంద్రంలో ఉపాధి కూలీలు పనిచేస్తున్న వర్క్ సైట్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా కూలీల హాజరును క్షేత్రస్థాయిలో పరిశీలించి,స్వయంగా హాజరు తీసుకున్నారు. పనిచేసేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని కూలీలకు సూచించారు. వారి వెంట ఫీల్డ్ అసిస్టెంట్ పద్మ ఉన్నారు.

# ఇందిరమ్మ నమూనా ఇంటి నిర్మాణ నాణ్యత పరిశీలన



**మునగాల మార్చి 11 (ప్రజా జ్యోతి):**-మునగాల మండల కేంద్రంలోని స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో ఇందిరమ్మ ఇందిరమ్మ నమూనా ఇంటి నిర్మాణ నాణ్యతను మునగాల మండలం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొప్పుల జైపాల్ రెడ్డి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నాణ్యతలో ఎలాంటి రాజీ పడకుండా నిర్మించాలని కాంట్రాక్టర్కు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటయ్య, మండల ఉపాధ్యక్షులు సామెల్, గ్రామ శాఖ అధ్యక్షులు నాయకులు సైదిరెడ్డి, పాషా, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# కేతావత్ శంకర్ నాయక్ ని ఎమ్మెల్సీగా ఎంపిక పట్ల హర్షం

## కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి నీమా నాయక్



**పాలక వీడు, మార్చి 11(ప్రజా జ్యోతి ):**పాలకవీడు మండలంలోని శూన్యంపహాడ్ గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రామవత్ నీమా నాయక్ ఆద్వర్యంలో ఎమ్మెల్యే కోట ఎమ్మెల్సీ లుగా గిరిజన నాయకుడు కేతవత్ శంకర్ నాయక్ ను ఎంపిక చేయడం పట్ల తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు నలమద ఉత్తమ్ కుమార్ రెడ్డి గారికి ధన్యవదములు తెలియజేయడం .జరిగింది. ఎమ్మెల్సీ గా ఎంపిక అయినా శంకర్ నాయక్ కు కృతజ్ఞతలు తెలీజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బీక్య ,మాజీ ఉప సర్పంచ్ చీన,పంతుల గ్రామ పార్టీ అధ్యక్షుడు కేశ్య ,వస్య సీనియర్ నాయకులు కేశ్యా,అబ్రహం,బొడ్కరతన్ గొబ్రి,య,సర్మన్,మీత్య, సక్రు,శ్రీను, రూప్లా,నంద,మహేష్, సైదా,పవన్,అశోక్, మీట్య, గోపా,శ్రీను,జాను, లక్పతి,పీక,మలచూర్,దుబ్లి,కిషన్, శ్రీరామ్,బాలకృష్ణ , సైద తదితర నాయకులు పాల్గొన్నారు

# నడిగూడెంలో భీమ్ దీక్ష పోస్టర్లు ఆవిష్కరణ.

**నడిగూడెం,వ్యోతి:**



నడిగూడెం మండలకేంద్రంలో స్వేరోస్ జిల్లా జనరల్ సెక్రెటరీ చెడపంగు నాగార్జున ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి భీమ్ దీక్ష్టర్లను ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..భీమ్ దీక్ష ఈనెల 15వ తేదీ నుండి ఏప్రిల్ 14 వరకు నేలకొండపల్లి దగ్గర బౌద్ధ క్షేత్రం వద్ద కొనసాగి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిరోజుముగుస్తుందనితెలిపారు. పోస్టర్ఆవిష్కరణలో స్వేరోస్నాయకులుపందిటిక్రాంతికుమార్,పాతకోట్ల శ్రీనివాస్,గంటెపంగు నాగార్జున, ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకులు గంటెపంగు నాగరాజు,దున్నా ప్రమోద్,పాతకోట్ల ఆకాష్, అశోక్ పాల్గొన్నారు.

# కస్తూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా మహిళ దినోత్సవం

**చండూరు మార్చి 11 (ప్రజా జ్యోతి):** చండూరు మండలంలోని పుల్లెంల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు శ్రీ కూపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి గారి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ కస్తూరి శ్రీచరణ్ గారి సహకారంతో "అంతర్జాతీయ మహిళా దినోత్సవం" సందర్భంగా పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయ మాతృమూర్తులను ఘనంగా సన్మానించడమైనది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కస్తూరి ఫౌండేషన్ సభ్యులు శ్రీ పిన్నింటి నరేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ మహిళలు లేనిదే సమాజం లేదని ,మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నారన్నారు. సృష్టికి ఆధారం మహిళ,సహనానికి మారుపేరు మహిళ. అలాంటి మహిళామణులకు గౌరవమిస్తే..మీ మాతృమూర్తిని పూజించినట్లే అవుతుంది. అన్ని రంగాల్లో అన్నీ తానై దూసుకుపోతున్న మహిళలకు మనవంతుగా చేయూతనిద్దామని అన్నారు.'యత్ర నార్యస్తు పూజ్యంతే, రమంతే తత్ర దేవతాః' అని మన సంస్కృతి చెబుతుంది. ఎక్కడైతే స్త్రీలు గౌరవింపబడతారో అక్కడ దేవతలు కొలువుంటారన్నారు. స్త్రీ సాధికారత కోసం నినదించినతొలిమహిళ స్త్రీవిద్య కోసం తన జీవితాన్ని ధారపోసిన త్యాగశీలిమహిళాలోకాన్ని తట్టిలేపిన ధీశాలిసామాజిక అసమానతలపై పోరాడిన సహృదయశీలిభారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు,రచయిత్రి సావిత్రిబాయి పూలే గారిని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కస్తూరి ఫౌండేషన్ సభ్యులు శ్రీ ఇరిగి శివ గారు,శ్రీ ముక్కాముల రాజు గారు,శ్రీ ముక్కాముల సైదులు గారు పాఠశాల ఉపాధ్యాయులు శ్రీ రాపోలు లక్ష్మీనారాయణ గారు,పాఠశాల మహిళా ఉపాధ్యాయులు శ్రీమతి హైమావతి గారు ,శ్రీమతి కూపిరెడ్డి సువర్ణ గారు,శ్రీమతి సునీత గారు ,శ్రీమతి సుగుణ గారు ,శ్రీమతి లక్ష్మీ గారు ,శ్రీమతి స్వప్న గారు ,శ్రీమతి జ్యోతి గారు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వంలో పడకేసిన పల్లె ప్రగతి

## -బి ఆర్ యస్ రాష్ట్ర యువజన నాయకుడు పెరుమాళ్ళ సతీష్

**పాలక వీడు, మార్చి 11(ప్రజా జ్యోతి ):**కాంగ్రెస్ ప్రభుత్వం లో పల్లె ప్రగతి పడకేసిందని, తెలంగాణలోని గ్రామాల అభివృద్ధి పూర్తిగా నిర్వీర్యం అయిందని అని బీ ఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు పెరుమళ్ళ సతీష్ అన్నారు. మంగళవారం రోజున పాలకీడు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. తెలంగాణలో గ్రామ పంచాయతీల అభివృద్ధిని పట్టించుకునే నాథుడే లేకుండా పోయాడు, సర్పంచ్ ల పదవీకాలం అయిపోయి నేటికీ సంవత్సరం మీద మూడు నెలలు కావస్తున్న కాంగ్రెస్ పార్టీ ఇప్పటివరకు స్థానిక సంస్థల ఊసు ఎత్తకపోవడం చాలా బాధాకరం, గ్రామాలలో వీధిలైట్లు ఏర్పాటు చేయకపోవడం, పారిశుద్ధ్య పనులు చేయకపోవడం గురించి అడిగినాదుడే లేకుండా పోయాడు అని కెసిఆర్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు తెలంగాణలోని గ్రామాలకు 33 జాతీయస్థాయి ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డు రావడం జరిగిందని, అట్లాంటి గొప్ప స్థాయికి తెలంగాణ తీసుకపోయిండు కేసీఆర్ ఇప్పుడున్న ఈ కాంగ్రెస్ గవర్నమెంట్ మాత్రం స్థానిక సంస్థల ఎన్నికలు పెట్టకుండా కాలయాపన చేయడం చాలా బాధాకరం,



గ్రామాలలో పారిశుద్యం పట్టించుకోకపోవడం వల్ల ప్రజలందరూ రోగాల బారిన పడు తున్నారుఅని, ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు పెట్టి గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలని టిఆర్ఎస్ పార్టీ నుండి డిమాండ్ చేస్తున్నాము అని అన్నారు.

# ఎండిపోయిన వరి పంట పొలాలకు ఎకరాకు 30000 రూపాయలు నష్టపరిహారం చెల్లించాలి:

నడిగూడెం , మార్చి 11, ప్రజా జ్యోతి: మండలం కరివిరాల గ్రామంలో ఎండిపోయిన వరి పంటల పొలాలను ప్రజా సమస్యలపై సిపిఎం పోరు బాటలో భాగంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, పరిశీలించి మాట్లాడుతూ ఎండిపోయిన వరి పొలానికి ఎకరానికి 30000 రూపాయలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కమిటీ సభ్యులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు, మండల కమిటీ సభ్యులు ఎస్కే మస్తాన్,శాఖకార్యదర్శి కేశగాని భద్రయ్యతో కలిసి



బెల్లంకొండ సత్యనారాయణ మాట్లాడుతూ ఎల్ 35 లిఫ్ట్ ద్వారా సాగునీరు రాకపోవడంతో పంటలు ఎండిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. నష్టపోయిన రైతులకు ఎకరాకు ముప్పై వేల రూపాయలు నష్టపరిహారం అందించాలని వారు డిమాండ్ చేశారు. ఎల్ 35 లిఫ్ట్ ద్వారా సంబంధిత అధికారులు నీళ్లు వెంటనే విడుదల చేయాలని అర్హత కలిగిన లిఫ్ట్ ఆపరేటర్లను అర్హత లేని వారిని లస్కర్లుగా పాతవారిని కొనసాగించాలని జిల్లా కమిటీ సభ్యులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. సర్వేలో భాగంగా ఉపాధి వ్యవసాయ కార్మికుల తో మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులు రామచంద్రారెడ్డి, గని, నరేష్, వీరబాబు, చంద్రం,రఫీ, వ్యవసాయ కార్మికులు ఎంకమ్మ, రాంబాయి,నాగమ్మ,పున్నమ్మ, లచ్చమ్మ,సక్కుబాయి, బొందమ్మ, బేగం తదితరులు పాల్గొన్నారు.

# జై భీమ్ అంబేద్కర్ దీక్షలు.. ఈ దీక్షల నియమ నిబంధనలివే



**గరిడేపల్లి,మార్చి 11(ప్రజా జ్యోతి):** సాధారణంగా ఇష్టదైవం అనుగ్రహం కోసం దీక్ష చేపడతారు ఇష్ట దైవం తలుచుకుంటూ 41 రోజుల పాటు దీక్ష పూని స్వాములు పూజలు నిర్వహిస్తూ ఉంటారు. అయ్యప్ప మాలలు, హనుమంతుడి దీక్షలు,శివ దీక్షలు,భవాని దీక్షలు ఇలా తమ తమ ఇష్ట దైవాలకు సంబంధించిన దీక్షలు పూని సన్మార్గంలో నడుస్తూ ఉంటారు అయితే మరో కొత్త తరహా దీక్ష సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం పోనుగోడు గ్రామానికి చెందిన నందిపాటి నరహరి జై భీమ్ దీక్ష ఆచరిస్తున్నాడు. మార్చ్ 11 నుంచి ఏప్రిల్ 11 వరకు 30 రోజులపాటు ఈ దీక్షను చేపట్టారు. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ పుట్టినరోజు వరకు ఈ దీక్షలు కొనసాగిస్తున్నారు. ఈ దీక్షలు చేపట్టిన వారంతా నీలి రంగులు చొక్కాలు ధరించి 30 రోజులపాటు మాంసం,మద్యం ధూమపానం వంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉంటారు. ప్రతిరోజు ఉదయం 5 గంటలకు నిద్రలేచి 40 నిమిషాల పాటు వ్యాయామం చేస్తారు. అబద్ధాలు ఆడకుండా ఇతరులను మోసం చేయకుండా నిజాయితీగా గడుపుతారు. ప్రతిరోజు కూడా తమకు నచ్చిన గ్రామానికి వెళ్లి అక్కడ అక్కడ పేదరికంలో ఉన్నవారికి తోచినంత సహాయం చేయడం,అంబేద్కర్ వారి కోసం అందించిన హక్కులను తెలియజేయడం మహనీయుల ఆశయాలను తెలియజేయడం వంటి కార్యక్రమాలను చేపడతారు. ఎటువంటి మోసాలకు పాల్పడకుండా అబద్ధాలు చెప్పకుండా నిజాయితీగా సన్మార్గంలో నడుస్తూ ఉంటారు మహనీయుల ఆశయ సాధనల కోసం వారు చూపించిన సన్మార్గంలో నడిచేందుకు తమను,తమ జాతిని,తమ కుటుంబాలను అభివృద్ధిపరిచేందుకు ఈ దీక్షలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాల ధనంజయ నాయుడు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాపోల్ నవీన్ కుమార్,మాదిగ జేఏసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రామ్ సైదులు,మాదిని రాంమూర్తి,మిడిషెనమెట్ల కేశవ్,రామ్ మధు,కుర్రి శివ, నందిపాటి రమేష్,సతీష్, నవీన్,నాగరాజు,పల్లి లిను,ఎస్కే గౌస్,రాజేష్,భిక్షం, వీరబాబు,ఘని,వాసు,రవి, ఏసు,లింగస్వామి,శ్రవణ్, నరేష్,సందీప్,శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# టౌన్ ఏసీపీ కార్యాలయాన్ని తనిఖీ చేసిన పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం

**కరీంనగర్**

కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని టౌన్ డివిజన్ ఏసీపీ కార్యాలయాన్ని మంగళవారం కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం ఐపీఎస్ సందర్శించారు. కార్యాలయంలో గల పెండింగ్ కేసులపై సమీక్ష చేసారు. వాటికి గల కారణాలు తెలుసుకున్నారు. త్వరితగతిన వాటిని పూర్తి చేయాలనీ సూచించారు. అర్బన్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ప్రతి నెల వారికి సంబందించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలన్నారు. సైబర్ నేరాల సంఖ్య రోజురోజుకీ పెరుగుతున్నందున, వాటి బారిన పడకుండా ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. పెండింగ్ వారెంట్ల అమలు చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాలపై చర్చించారు. తరుచూ రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను బ్లాక్ హెూల్స్ గా గుర్తించి, రోడ్డు ప్రమాదాల నివారణకై చర్యలు చేపట్టాలన్నారు. గంజాయి రవాణా, అక్రమ ఇసుక రవాణా మరియు పి.డి.ఎస్. బియ్యం, పేకాట స్థావరాలను గుర్తించి ఆడేవారిని పట్టుకోవడం, వంటి వాటిని గుర్తించి తగిన కేసులు నమోదు చేసి, వాటిపై ఉక్కుపాదం మోపాలన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఏసీపీ వెంకటస్వామి, ఇన్స్పెక్టర్లు వన్ టౌన్ బిల్లా కోటేశ్వర్, త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ జాన్ రెడ్డి, మహిళా పోలీసు స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీలత తో పాటు ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రాజెక్టుల కింద సాగు చేస్తున్న పంటలకు సాగునీరు అందించేందుకు ఎలాంటి ఇబ్బంది లేదు

## రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు





**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**నల్గొండ మార్చి 11(ప్రజాజ్యోతి ప్రతినిధి):** నల్గొండ జిల్లాలో ఆయా ప్రాజెక్టుల కింద సాగు చేస్తున్న పంటలకు సాగునీరు అందించేందుకు ఎలాంటి ఇబ్బంది లేదని, ఈ విషయంలో రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి స్పష్టం చేశారు. రబిలో సాగులో ఉన్న పంటలకు సాగునీరు అందటం లేదని వస్తున్న దుష్ప్రచారాలను నమ్మవద్దని, రైతులను తప్పుదోవ పట్టించి దుష్ప్రచారాలు చేసే వారి పట్ల కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు, ఉదయ సముద్రం ప్రాజెక్టుల కింద ప్రస్తుతం సాగులో ఉన్న పంటలకు ఎలాంటి నీటి కొరతలేదని ఆమె తెలిపారు. రబి పంటలకు సాగునీటి విడుదల నిర్వహణ పై సోమవారం రాష్ట్ర మంత్రులు, చీఫ్ సెక్రటరీ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన నేపథ్యంలో మంగళవారం ఆమె మంత్రుల ఆదేశాల మేరకు నల్గొండ జిల్లా, పానగల్ సమీపంలో ఉన్న ఉదయ సముద్రం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ను ఇరిగేషన్, రెవిన్యూ వ్యవసాయ అధికారులతో కలిసి సందర్శించారు. ఉదయ సముద్రం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లో 1.5 టిఎంసిల నీటికీ గాను 0. 86 టీఎంసీల నీటిని ఉదయ సముద్రం ద్వారా వదలడం జరుగుతున్నదని, ప్రస్తుతం ప్రాజెక్టు కింద ఉన్న 67,000 ఎకరాలకు ఈ నీరు సాగు బడికి వార బంది ప్రకారం పంట కోత వచ్చేవరకు ఇస్తామని తెలిపారు. అందువల్ల రైతులు ఆందోళన చెందవద్దని కోరారు. ఉదయ సముద్రం డి-40 కింద ఉన్న 11 -ఎల్ డిస్ట్రిబ్యూటరీ కెనాల్ ను జిల్లా కలెక్టర్ సందర్శించారు. అనంతరం మాట్లాడుతూ 11 ఎల్ కింద ఉన్న మామిడాల, సర్వారం, ఇందుగుల, గోరింకలపల్లి గ్రామాలన్నిటికీ వారబంది ద్వారా నీరు వస్తుందని, ఈ గ్రామాల తర్వాత కూడా సాగునీరు అందుతుందని స్పష్టం చేశారు. ఆయకట్టు చివరి భూములకు సాగునీరు అందించేందుకుగాను రెవెన్యూ, ఇరిగేషన్, వ్యవసాయ అధికారులతో సంయుక్తంగా ఉదయ సముద్రం ను సందర్శించడం జరిగిందని తెలిపారు. ప్రాజెక్టు కింద నీటి కొరత గాని, తేమ విషయంలో ఎలాంటి ఇబ్బంది లేదని, ఫిబ్రవరి నుండి ఎండలు తీవ్రమైన దృష్ట్యా కొంతవరకు నీరు తగ్గిన మాట వాస్తవమని ఆమె తెలిపారు. ఉదయ సముద్రం కు సాగునీటిని విడుదల చేసిన తర్వాత 30% భూగర్భ జలాలు పెరిగాయని అందువల్ల ఉదయ సముద్రం చుట్టుపక్కల రైతులు ఆందోళన చెందాల్సిన పనిలేదని చెప్పారు. ఇరిగేషన్ ,పోలీస్ రెవిన్యూ, వ్యవసాయ అధికారులు అందరూ సాగునీటిని ఎప్పటికప్పుడు నియంత్రణ చేస్తున్నామని, ఏ ప్రాంతంలో ఎంత నీటిని ఇవ్వాలనే విషయంపై ప్రతి రోజు పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో రైతులు, ప్రజలు విషయంలో ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. జిల్లాలోని అన్ని మండల వ్యవసాయ అధికారుల కార్యాలయాలలో ఫిర్యాదుల విభాగాలను ఏర్పాటు చేశామని, వ్యవసాయానికి సంబంధించి సాగునీరు, తాగునీటి విషయంలో ఏవైనా సమస్యలు ఉంటే పీర్యాదులు సమర్పించవచ్చుని, తక్షణమే సంబంధిత శాఖల అధికారులు వీటిని పరిష్కరించడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. నకిరేకల్, మునుగోడు, నల్గొండ నియోజకవర్గాలలోని కెనాల్స్ ద్వారా సాగు చేసే భూములకు ఎలాంటి సాగునీటి కొరతలేదని, 10 రోజుల్లో ఇక్కడ కోతలు కూడా పూర్తికానున్నాయని, అయితే దేవరకొండ, మిర్యాలగూడ తదితర ప్రాంతాలలో సాగు చేస్తున్న వేరుశనగ పంటలు ఆలస్యంగా సాగు చేశారని, అక్కడ కూడా పంటలు ఎండిపోకుండా రైతులు ఇబ్బందులు పడకుండా తగు చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, ఉదయ సముద్రం ఈ ఈ శ్రీనివాస్ రెడ్డి, తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

# ఎరువుల దుకాణాలపై విజిలెన్స్ దాడులు కాలం చెల్లిన 1,97,000 ల మందుల గుర్తింపు,సీజ్ యాజమాన్యాలపై కేసు నమోదు

**మిర్యాలగూడ, మార్చి 11,( ప్రజాజ్యోతి ):** మిర్యాలగూడ మండలంలో మంగళవారం ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ దుకాణాలపై వ్యవసాయ శాఖ, విజిలెన్స్ శాఖ అధికారులు సంయుక్త దాడులు నిర్వహించారు. విజిలెన్స్ సిఐ ఎస్.కె.గౌస్, నరసింహారెడ్డి, ఏఈఓ షఫీ, మండల వ్యవసాయ అధికారి ధీరావత్ సైదా నాయక్ ల ఆధ్వర్యంలో రవీంద్ర నగర్ లోని మిర్యాలగూడ రైతు ఆగ్రో సేవా కేంద్రం, నంది పహాడ్ లోని లక్ష్మీ వెంకటేశ్వర ఫర్టిలైజర్స్ దుకాణాలలో తనిఖీలు నిర్వహించారు. ఆయా దుకాణాలలో గడువు తీరిపోయిన సుమారు లక్ష 97 వేల రూపాయల విలువైన పురుగుమందులను గుర్తించి సీజ్ చేశారు. గడువు తీరిపోయిన మందులను కలిగి ఉన్నందుకు షాపు యాజమాన్యాలపై కేసు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. అనంతరం రైతులను విచారించి వివరాలు రాబట్టారు. ఆధికారుల కనుసన్నల్లోనే దుకాణాల నిర్వహణ..? నియోజకవర్గంలో పలు ఎరువుల దుకాణాలు వ్యవసాయ శాఖ అధికారుల కనుసన్నల్లోనే బినామీ పేర్లతో నడుపుతున్నట్లు పెద్ద



ఎత్తున ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. సంబంధిత శాఖకు సంబంధించిన వారే కావడం తో రైతుల నుండి వచ్చే ఫిర్యాదులు బయటకు రాకుండా , ఉన్నతాధికారుల దాడులు లేకుండా ఎక్కడికక్కడ మేనేజ్ చేస్తున్నట్లుగా వ్యాఖ్యలువినిపిస్తున్నాయి. అధికారులు కొందరు నాకు మీరు,మీకు మేము అన్న చందంగా అండగా ఉంటూ కాలం చెల్లిన, నాసిరకం సరుకులను అంటగడుతున్నట్లుగా రైతుల నుండి ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. వీటిపై ఉన్నతాధికారులు మరింత దృష్టి సారించాలని రైతులు కోరుతున్నారు...

# గ్రూప్-2 ప్రథమ ర్యాంకర్ హర్షవర్ధన్



**కోదాడ టౌన్ ,మార్చి 11 (ప్రజా జ్యోతి):** మంగళవారం ప్రకటించిన టీజీపీఎస్సీ గ్రూప్ -2 ఫలితాల్లో సూర్యాపేట జిల్లా కోదాడకు చెందిన నారు వెంకట హర్షవర్ధన్ రెడ్డి రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచాడు. హర్షవర్ధన్ 447.80 మార్కులు సాధించి తన ప్రతిభను చాటాడు. 1,2 తరగతులు ఖమ్మంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో చదివిన ఇతను 3 నుంచి 7 వ తరగతి వరకు ఖమ్మంలోని కేంద్రీయ విద్యాలయంలో చదివాడు. 8 నుంచి ఇంటర్ వరకూ ప్రైవేట్ విద్యాలయాల్లో చదివిన హర్షవర్ధన్ తాడేపల్లిగూడెంలోని ఎన్ఐటీలో తన బీ టెక్ పూర్తి చేశాడు. హర్షవర్ధన్ తండ్రి రమణారెడ్డి ప్రస్తుతం కోదాడలోని కేఆర్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గా ఉన్నారు. ఇతని విజయంపై కళాశాల అధ్యాపకులు వేముల వెంకటేశ్వర్లు, జీ లక్ష్మయ్య, ర్.పిచ్చిరెడ్డి, ఎం.రత్నకుమారి,కే.జ్యోతిలక్ష్మి, టీ మమత, జీ యాదగిరి, వీ బలభీమ రావు, ఎస్కే ముస్తఫా, ఆరిఫ్ ఖాన్ తదితరులు అభినందనలు తెలిపారు. స్నేహితులు, బంధువులు, కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.

## ఉద్యోగార్థులకు ఉచిత మధ్యాహ్న

# భోజనం ఏర్పాటుకు శ్రీకారం

### ప్రారంభించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్

**మిర్యాలగూడ, మార్చి 11,( ప్రజాజ్యోతి ):**



కాంపిటేటివ్ ఎగ్జామ్స్ కు ప్రిపేర్ అవుతున్న ఉద్యోగార్దులకు ఉచిత భోజనం ఏర్పాట్లను లయన్స్ క్లబ్, రైస్ మిల్లర్స్ ఆధ్వర్యంలో మంగళవారం మిర్యాలగూడ పట్టణంలో స్థానిక గ్రంథాలయం వద్ద శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్ ) ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన అభ్యర్థులు పట్టణంలోని గ్రంథాలయం లో వుంటూ అభ్యసనం చేస్తున్నారు. దూర ప్రాంతాల నుంచి రావడంతో సకాలంలో భోజన సౌకర్యమును లేక ఇబ్బందులు పడుతుండటాన్ని గమనించిన స్థానిక ఎమ్మెల్యే వారికి ఉచితంగా భోజన సౌకర్యం ఏర్పాటు చేయాలంటూ రైస్ మిల్లర్స్ అసోసియేషన్, లయన్స్ క్లబ్ వారికి తెలపడం తో వారు ఆమోదం తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం మూడు నెలల పాటు ఉచితంగా భోజనం కార్యక్రమాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సౌకర్యాలను వినియోగించుకొని విద్యార్థులు పోటీ పరీక్షలకు సన్నద్ధమై అనుకున్న లక్ష్యాన్ని సాధించి తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. పది రోజులపాటు అన్నదానం చేసేందుకు లైన్స్ క్లబ్ కి చెందిన బి ఎం నాయుడు ముందుకు రావడంతో ఆయనను అభినందించారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్నాటి రమేష్, లయన్స్ క్లబ్ మిర్యాలగూడ అధ్యక్షుడు యనగండ్ల లింగయ్య, ముక్కపాటి వెంకటేశ్వరరావు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, తాజా మాజీ కౌన్సిలర్లు దేశిడి శేఖర్ రెడ్డి, మహమ్మద్ జానీ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిల శ్రీనివాస్, డాక్టర్ జాడీ రాజు, పాశం మాధవరెడ్డి, ఏచూరి మురహరి భాగ్యలక్ష్మి, సింగు రాంబాబు, కోలా సైదులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం ఎల్ఆర్ఎస్‌పై 25 శాతం రిబేటు ప్రకటించడం ప్రజలకు గొప్ప అవకాశం

**ఎల్ ఆర్ ఎస్ ను చెల్లించిన వారికి 25% రిబేటు ఇస్తున్న విషయాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకునేలా పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలి**



జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ మార్చి 11(ప్రజాజ్యోతి ప్రతినిధి):** రాష్ట్ర ప్రభుత్వం ప్లాట్ల రెగ్యులరైజేషన్ కు ఈ నెల 31 లోగా ఎల్ ఆర్ ఎస్ ను చెల్లించిన వారికి 25% రిబేటు ఇస్తున్న విషయాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకునేలా పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మున్సిపల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆమె నల్గొండ మున్సిపల్ కార్యాలయంలో ఎల్ ఆర్ ఎస్ పై లైసెన్స్ టెక్నికల్ ప్లానర్లు, లే ఔట్ ఓనర్లు, రిజిస్టర్డ్ డాక్యుమెంట్ రైటర్లతో సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎల్ ఆర్ ఎస్ పై 25 శాతం రిబేటు ప్రకటించడం ప్రజలకు గొప్ప అవకాశం అని,ఇది తిరిగి రాదని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా ప్రజలకు స్పష్టం చేయాలని చెప్పారు. ఎల్ ఆర్ ఎస్ కు సంబంధించి ఏవైనా సందేహాలు ఉంటే మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ద్వారా వెంటనే నివృత్తి చేసుకోవాలని చెప్పారు. ఎల్ ఆర్ ఎస్ పై విస్తృతంగా ప్రచారం చేయాలని, ఫ్లెక్సీ బ్యానర్లు, ప్రకటన ఇవ్వాలని ఆమె సూచించారు. గతంలో నల్గొండ జిల్లాలో ఎల్ఆర్ఎస్ పెద్ద ఎత్తున చేయడం జరిగిందని, ఇప్పుడు కూడా ఎల్ ఆర్ ఏస్ నిర్దేశించిన సమయంలో గా విజయవంతంగా పూర్తి చేయాలని, ప్రభుత్వ నియమ, నిబంధనల ప్రకారం కార్యచరణ ప్రణాళిక తయారు చేసుకొని పారదర్శకంగా శాస్త్రయుక్తంగా చేపట్టాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముజాబ్ అహ్మద్ పాల్గొన్నారు.



# లేఅవుట్ రెగ్యులరైజేషన్ లేని ప్లాటు రిజిస్ట్రేషన్ చేయవద్దు

**సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ సిబ్బందితో సమావేశంలో కమిషనర్**



**మిర్యాలగూడ, మార్చి 11, ( ప్రజాజ్యోతి ):-** లేఅవుట్ రెగ్యులైజరేషన్ లేని ప్లాట్ల ను రిజిస్ట్రేషన్ చేయవద్దని మునిసిపల్ కమీషనర్ ఎండి. యూసుఫ్ కోరారు. మంగళవారం స్థానిక మునిసిపల్ కార్యాలయ మీటింగ్ హాలులో జరిగిన సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ సిబ్బంది, డాక్యుమెంట్ రైటర్స్, టౌన్ ప్లానర్స్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఈ నెలాఖరు వరకు ఎల్ఆర్ ఎస్ చేయించుకునే వారికి 25 శాతం రాయితీ ఉంద న్నారు. ఈ విషయం రిజిస్ట్రేషన్ కు వచ్చే వారికి చెప్పాలని, చెల్లింపులు జరిగేలా చూడాలన్నారు. రెగ్యులరైజేషన్ జరిగిన తర్వాతే రిజిస్ట్రేషన్ చేయాలని ఆయన కోరారు. ఎల్ఆర్ఎస్ అమలుకు పూర్తిగా సహకరిస్తామని సబ్ రిజిస్ట్రార్ బలరాం యాదవ్ తెలిపారు. సమావేశంలో టీపిఎస్ అంజయ్య తదితరులు ఉన్నారు.

# పెండింగ్ బిల్లులు వేతనాలు వెంటనే విడుదల చేయాలి

**ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం పదివేల వేతనం చెల్లించాలి**


**-పోలే సత్యనారాయణ**

**నార్కట్ పల్లి, మార్చి 11 ( ప్రజా జ్యోతి ):** తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం లో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులకు రావలసిన పెండింగ్ వేతనాలు బిల్లులు వెంటనే విడుదల చేసి, ప్రభుత్వము ఇచ్చిన మాట ప్రకారం పదివేల వేతనం చెల్లించాలని తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ సిఐటియు జిల్లా కార్యదర్శి పోలే సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం నార్కెట్పల్లి మండలం లోని నార్కట్పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నెమ్మని పండ్లవాయి అక్కనపల్లి అమ్మనబోలు నక్కలపల్లి షా పెళ్లి పల్లెపాడు తదితర పాఠశాలలో కార్మికులను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ కార్మికులకు సుమారుగా 8 నెలల నుంచి గుడ్ల బిల్లులు, మూడు నెలల నుంచి గౌరవ వేతనం, మెనూ చార్జీలు రాక అప్పులు తెచ్చిన దగ్గర వడ్డీలు కట్టలేక అవమానాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇచ్చే అతి తక్కువ గౌరవ వేతనం, మెనూ చార్జీలు సకాలంలో చెల్లించి కార్మికులను ఆదుకోవాలని, ప్రభుత్వం అధికారంలోకి రాగానే కార్మికులకు పదివేల వేతనం చెల్లిస్తామని తమ మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా కార్మికులకు పదివేల రూపాయల వేతనం చెల్లించి మాట నిలబెట్టుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా




మెనూ చార్జీలు పెంచాలని అంగన్వాడి కేంద్రాల మాదిరిగా ప్రభుత్వమే గుడ్లు సరఫరా చేయాలని వంటకు కావలసిన గ్యాస్ ను పూర్తిగా సబ్సిడీకి అందజేయాలని కార్మికులకు ప్రొసిడింగ్ ఆర్డర్స్, గుర్తింపు కార్డులు ప్రభుత్వమే ఇవ్వాలని లేదంటే అన్ని సరుకులు ప్రభుత్వమే సరఫరా చేసి కార్మికులకు కనీస వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. పెండింగ్ బిల్లులు తదితర సమస్యలకై ఈనెల 19వ తేదీన జిల్లాకలెక్టరేట్ ముందు జరిగే మహా ధర్నాకు కార్మికులు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ మండల కార్యదర్శి చింత సంగీత మండల నాయకులు బత్తిని సునీత, ఆండాలు, సుశీల, యాదమ్మ ,అరుణ, శైలజ, నాగమ్మ, అక్కనపల్లి యాదమ్మ, మంద రేణుక తదితరులు పాల్గొన్నారు.

# అల్లి కీర్తనకు యాదవ సంఘం సన్మానం



**హాలియా,మార్చి11(ప్రజా జ్యోతి):**ఈనెల 10వ తేదీన విడుదలైన గ్రూప్-1 పరీక్ష ఫలితాల్లో అనుముల మండల మాజీ ఎంపీపీ అల్లి నాగమణి పెద్దిరాజు ల కూతురు అల్లి కీర్తన 462.5 మార్కులతో గ్రూపు-1 ర్యాంక్ సాధించింది.ఈ సందర్భంగా మంగళవారం హాలియా పట్టణ యాదవ సంఘం ఆధ్వర్యంలో అల్లి కీర్తన ను ఘనంగా సన్మానించారు. కీర్తన సాధించిన విజయం పట్ల యాదవ సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో యాదవ ఉద్యోగుల సంఘం నాయకులు చింతల వెంకటేశ్వర్లు యాదవ్,యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ అధ్యక్షుడు రాజా రమేష్ యాదవ్,నడి రామచంద్రం యాదవ్,చిలకల కాశయ్య యాదవ్,కట్టే బోయిన సైదులు యాదవ్ ,బూడిద గోవిందు,నడ్డి బాలరాజు,సండ్రాల కొండల్ నల్లబోతు వెంకన్న,గంధం రామన్న,బొల్లిగొర్ల శ్రీనివాస్ , రాజశేఖర్,మండలి శ్రీనివాస్,మేకల వెంకన్న,పొదిలి మల్లయ్య తదితరులు ఉన్నారు.

# కంటి అద్దాలు పంపిణీ చేసిన ఎంపీడీవో యాకూబ్ నాయక్

**రామన్నపేట మార్చి 11 ప్రజా జ్యోతి.**

అంధత్వ నియంత్రణ కోసం జాతీయఆరోగ్య మిషన్ ఎన్ హెచ్ ఎం కార్యక్రమంలో భాగంగా ఆర్ బి ఎస్ కే రామన్నపేట (టీం బి) ఆధ్వర్యంలో గత నెలలో గవర్నమెంట్ డిస్ట్రిక్ట్ హాస్పటల్ భువనగిరి



లో విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించినారు. అందులో భాగంగా ఎంపీడీఓ యాకుబ్ నాయక్ సమక్షంలో జనంపెల్లి రెసిడెన్షియల్ విద్యార్థులకు కంటి అద్దాలు పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమం లో వైద్యులు డాక్టర్ శ్రీకాంత్,డాక్టర్ సనోబర్ సయీద, ఫార్మసిస్ట్ కళ్యాణి, ఏ ఎన్ ఎం శ్వేత, ఇంచార్జి ప్రిన్సిపాల్ హేమలత తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సంతాన వేణుగోపాల స్వామి వారి వార్షిక కళ్యాణ బ్రహ్మోత్సవాలు

**కోదాడ టౌన్, మార్చి 11 (ప్రజా జ్యోతి):**మండల పరిధిలోని తొగర్రాయి గ్రామంలో ప్రాచీన శ్రీ సంతాన వేణుగోపాల స్వామి వారి వార్షిక కళ్యాణ బ్రహ్మోత్సవాలు అధ్యయనోత్సవాలతో మంగళవారం ప్రారంభమయ్యాయి అని దేవాలయ చైర్మన్ అమరనాయిని వెంకటేశ్వరరావు తెలిపారు. మంగళవారం కళ్యాణ బ్రహ్మోత్సవాలకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. కళ్యాణ బ్రహ్మోత్సవాలు మార్చి 18 వ తేదీ వరకు జరుగుతాయన్నారు. మార్చి 13 వ తేదీన ఉదయం మంగళ వాయిద్యాలతో మామిడి తోరణాల అలంకరణ, స్వామివారి ఉత్సవమూర్తులకు నవకలశ పంచామృత అభిషేకం, నూతన పట్టు వస్త్రాలంకరణ. సాయంత్రం 4గం నుండి విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం, దీక్షాధారణ, దేవతాహ్వానం, గరుడపట ఆదివాసము జరుగును. రాత్రి 7 గంటల నుండి సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా సమూహ నృత్య పోటీలు (గ్రూప్ డాన్స్ పోటీలు) గెలుపొందిన వారికి నగదు బహుమతుల ప్రధానం ఉంటుంది అన్నారు. మార్చి 14 వ తేదీన పాల్గుణ పౌర్ణమి (హోళి) రోజున ఉదయం హోమము, ధ్వజారోహణ, గరుడ ముద్దలు, బలిహరణ. సాయంత్రం 4 గంటల నుండి మహిళలకు ముగ్గుల పోటీలు, కోలాట ప్రదర్శనలు జరుగును. రాత్రి 8 గంటల నుండి ఎదుర్కోలు, దివిటీ ఉత్సవం, స్వామి వారి కల్యాణ మహోత్సవం వేద పండితులచే వైభవంగా జరుగును. మార్చి 15 ఉదయం సుదర్శన నరసింహ హోమం, పూర్ణాహుతి, చక్రస్నానం వేద ఆశీర్వచనం, అన్నదాన కార్యక్రమం జరుగును. మార్చి 16 ఆదివారం స్వామివారి గరుడవాహన సేవ గ్రామోత్సవం జరుగును. మార్చి 17వ తేదీన రాత్రి పవళింపు సేవ భజన కార్యక్రమం జరుగును. మార్చి 18 వ తేదీన



క్షేత్రపాలకుడైన శ్రీ కార్యసిద్ధి హనుమంతుల వారికి వార్షికోత్సవ విశేష అభిషేక, ఆకుపూజ, హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమాలు జరుగును. ఈ కార్యక్రమాలకు సంబంధించిన సకల ఏర్పాట్లు పూర్తి చేసినట్లు దేవాలయ కమిటీ చైర్మన్ అమరనాయిని వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అర్చకులు ముడుంబ విష్ణువర్ధనఆచార్య, ముడుంబ లక్ష్మనాచార్యులు, రెంటాల పుల్లేశ్వరశర్మ, నందుల లక్ష్మీనరసింహశాస్త్రి, పిఏసిఎస్ వైస్ చైర్మన్ బుడిగం నాని, సొసైటీ డైరెక్టర్లు గుండపనేని ప్రభాకర్ రావు, కాసాని పుల్లయ్య, కమిటీ సభ్యులు కన్నెబోయిన సింగరయ్య, అమెరబోయిన ఉపేందర్, ఎర్రయ్య, బాలెబోయిన ఏడుకొండలు వేనేపల్లి నరసింహారావు, జడ వెంకటేష్, బాలెబోయిన ధనమూర్తి, యలమర్తి వెంకటనారాయణ, నాగార్జున, విక్కీ, కోటేష్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లు, బ్రిడ్జి నిర్మాణం చేపట్టి ప్రజల ప్రాణాలను కాపాడాలి

## - సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ

**భూదాన్ పోచంపల్లి, మార్చి 11 (ప్రజాజ్యోతి):**సిపిఎం పోరుబాటలో భాగంగా భూదాన్ పోచంపల్లి మండలం కనుముక్కల గ్రామంలోని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గ్రామంలో నెలకొన్న సమస్యలను సర్వే చేసి నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ రోజుకు వందలాదిమంది కనుముక్కల మీదుగా వలిగొండ వరకు వెళ్లే దారి ఆషిగాని కుంట వద్ద రోడ్డును ఇరువైపులా తోవ్వడం వల్ల పెద్ద గుంతలు ఏర్పడి ఆ రోడ్డు వెంబడి ప్రయాణిస్తున్న ప్రయాణికులు చాలామంది ప్రాణాలు పోగొట్టుకొని కాళ్ళు, చేతులు కూడా ఇరగొట్టుకున్నారని ఆవేదన వెలిబుచ్చారు. ఇప్పటికైనా పాలకులు ఆ రోడ్డు సమస్యను పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. కనుముక్కల నుండి చౌటుప్పల్ కు వెళ్లే మార్గంలో కూడా బ్రిడ్జి నిర్మాణం ఏర్పాటు చేయాలని కోరారు. ఈ బ్రిడ్జి నిర్మాణం కోసం గత ప్రభుత్వము శంకుస్థాపన చేసి శిలాఫలకము ఏర్పాటు చేసి పనులు మార్చారు అన్నారు. ఇంకా గ్రామంలో అనేకమంది రైతులకు రుణమాఫీ కాలేదని, రైతు భరోసా కూడా రాలేదని ఇప్పటికైనా వారందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేసి రైతు భరోసా ఇవ్వాలని కోరారు. ఈ



కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి, పట్టణ కార్యదర్శి దుబ్బకా జగన్, పార్టీ మండల కార్యదర్శివర్గ సభ్యులు మంచాల మధు, శాఖ కార్యదర్శి జంగయ్య, గ్రామ నాయకులు జంగారెడ్డి, జనార్దన్ రెడ్డి, భూపాల్ రెడ్డి, పాండురంగారెడ్డి, నర్సిరెడ్డి, సాయిరెడ్డి, సూరమ్మ, అమురమ్మ, సుగుణమ్మ, శోభ, జయమ్మ, అలివేల, యాదమ్మ, అమృత తదితరులు పాల్గొన్నారు.

# తపాలా సేవలు సద్వినియోగం చేసుకోవాలి

## - మేనేజర్ సంతోష్

**భూదాన్ పోచంపల్లి, మార్చి 11 (ప్రజాజ్యోతి):**పట్టణ కేంద్రంలో తపాలా శాఖ అతి తక్కువ ప్రీమియంతో యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ పాలసీలను అందిస్తుడటంతో ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మేనేజర్ సంతోష్ హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం రోజున పట్టణ కేంద్రంలోని మార్కండేయ దేవస్థానం ప్రాంగణంలో తపాలా శాఖ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు బీమా పాలసీలను తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఐపిపిబి మేనేజర్ సంతోష్ పోచంపల్లి ఎస్పిఎం వెంకన్న బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ కే.కుమార్ కూచిపూడి కేజీయ మిర్యాల భాను కుమార్ లక్ష్మణ్ సీతారాములు



లక్ష్మయ్య భాను తదితరులు పాల్గొన్నారు.

# శ్రావణ్ కుమార్ మరణం పట్టణ కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

## - మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**హుజూర్ నగర్ మార్చి 11 (ప్రజాజ్యోతి):**



మాజీ కౌన్సిలర్ శ్రావణ్ కుమార్ మరణం పట్టణ కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని నీటిపారుదల శాఖ పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన శ్రావణ్ కుమార్ మృతదేహానికి మంగళవారం మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డిపార్టీ జెండా కప్పి పూలమాల వేసి నివాళు లర్పించి మాట్లాడారు. శ్రావణ్ కుమార్ మరణం పార్టీకి తీరని లోటని, కాంగ్రెస్ పార్టీ కష్టకాలం ఉన్న రోజుల్లో ఆయన ఎన్ని కష్టాలు వచ్చినా పార్టీ కోసం పని చేశారని మంచి వ్యక్తిత్వం కలిగిన వ్యక్తి అని అలాంటి వ్యక్తి ఈరోజు మనకు దూరం అవటం చాలా బాధాకరమని అన్నారు. మరియు కస్తాల శ్రవణ్ కుటుంబాన్ని పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కుమార్ కుటుంబానికి పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి గౌటే లక్ష్మణ్ 50కిలోల బియ్యం సాయం



**రాజపేట, మార్చి 11 (ప్రజా జ్యోతి)**:ఇటీవల రాజుపేట గ్రామం కొత్తకాలని లో మరణించిన షాపూరి యాదమ్మ కుటుంభానికి మంగళవారం గౌటే ఫౌండేషన్ ఆధ్వర్యంలో గౌటే లక్ష్మణ్ 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో మిత్రులు గొల్ల కొండ బిక్షపతి, సిరిపంగా నరసింహులు, ఎర్ర గోకుల అశోక్, సాధన బోయిన నరేష్, గౌటే భాస్కర్, కొత్త కర్నకర్ తదితరులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. గౌటే లక్ష్మణ్ కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు చెప్పారు.

# అన్ని బాగానే ఉన్నాయి

**రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద**

**కరీంనగర్**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్ఎండి కాలనీలోని జ్యోతిబాపూలే బిసి హాస్టల్, కళాశాలను మంగళవారం రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా హాస్టల్ లోని భోజన వసతి, స్టోర్ రూమ్, కిచెన్, డైనింగ్ హాల్, తరగతి గదులు,టాయిలెట్స్, మంచినీటి వసతి వంటి పలు వసతులపై కళాశాల హాస్టల్ ఆవరణలో విస్తృతంగా పర్యటించి, విద్యార్థులకు అందుతున్న భోజనం వసతి, మౌలిక వసతులు, విద్య బోధన, ఇబ్బందులు, సమస్యలు వంటి పలు అంశాలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హాస్టల్ సందర్శనలో విద్యా బోధన, భోజన వసతి వంటివి అన్నీ బాగానే ఉన్నాయని, ఎక్కువ సంఖ్యలో ఉన్న విద్యార్థులకు సరిపడా డైనింగ్ హాలు లేదని, దీనితో కొద్దిగా విద్యార్థులు ఇబ్బందులు పడుతున్న విషయం తన దృష్టికి వచ్చిందని అన్నారు. ఈ ఆకస్మిక సందర్శనలో హాస్టల్లో విద్యార్థులకు కల్పిస్తున్న మౌలిక వసతులు, సమస్యలు, ఇబ్బందులు, అదే విధంగా విద్యార్థులకు ఎంత వరకు అందుతున్నాయి..

# గ్రామాలలో ప్రతినెల ...(మొదటిపేజీ తరువాయి)

ఈ సందర్భంగా చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో ఎస్సీ, ఎస్టీల భూములకు సంబంధించి (9) కేసులు పెండింగ్ లో ఉన్నాయని, ఈ కేసులకు సంబంధించి మార్చి 31 లోగా నివేదికలు పంపించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ని ఆదేశించారు. అలాగే జిల్లాలో ఎస్సీ, ఎస్టీలపై దాడులకు సంబంధించి(17 )కేసులు పెండింగ్ లో ఉన్నాయని వీటికి సంబంధించిన నివేదికలు పంపించాలని కోరగా, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ మాట్లాడుతూ 12 కేసులకు ఇదివరకు నివేదికలు పంపించామని, 5 కేసులకు సంబంధించి నివేదికలు పెండింగ్ లో ఉన్నాయని, కమిషన్ ఆదేశాల మేరకు నిర్దేశించిన సమయంలో నివేదికలు పంపిస్తామన్నారు. 37 కేసులలో చార్జి సీటు ఇంకా దాఖలు చేయలేదని చార్జెస్ షీట్ సకాలంలో దాఖలు చేయకపోతే లబ్ధిదారులు నష్టపోవాల్సి వస్తుందని, అందువల్ల ఎస్సీ, ఎస్టీలపై దాడులు జరిగిన కేసులలో తక్షణమే చార్జి సీట్లు దాఖలు చేయాలని చైర్మన్ ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీలకు ఇచ్చే పరిహారం విషయంలో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తెస్తే ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. జిల్లాలో కొన్ని ప్రాంతాలలో దేవాలయ ప్రవేశం, అంటరానితనం, ఎస్సీ, ఎస్టీలపై దాడుల వంటి తమ దృష్టికి వచ్చాయని, వీటన్నిటి నివారణకు గాను ప్రతి నెల చివరన గ్రామాలలో సివిల్ రైట్స్ డే నిర్వహించాలని, ఇందుకుగాను సంబంధిత సబ్ ఇన్స్పెక్టర్లు, తహసిల్దారులు సంవత్సరానికి సంబంధించి కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని, ఏ నెలలో, ఏ గ్రామంలో సివిల్ రైట్స్ డే చేసే విషయాలను స్పష్టంగా తెలియజేయాలని, సివిల్ రైట్స్ డే లను మొక్కుబడిగా కాకుండా గ్రామం మధ్యలో నిర్వహించి చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, మినిట్స్ రికార్డ్ చేయాలని చెప్పారు. అలాగే జిల్లా స్థాయి ఎస్ సి,ఎస్ టి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేయాలని, విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ నిర్వహించే విషయాన్ని వారం రోజుల ముందే కమిషన్ దృష్టికి తీసుకు వచ్చినట్లయితే తాను కానీ, లేదా సభ్యులు కానీ జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీల సమావేశాలకు హాజరవుతామని స్పష్టం చేశారు. ఔట్సోర్సింగ్ ఏజెన్సీల ఏర్పాటులో ఎస్సీ, ఎస్టీలను ప్రోత్సహించాలని, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ అమలు విషయంలో ఎవరైనా లక్ష్మణ రేఖ దాటినట్లయితే చర్యలు తప్పవని, ఎంపీ నిధులు, సి డి పి తదితర అన్ని నిధులలో ఎస్సీ, ఎస్టీలకు దక్కాల్సిన వాటాను తప్పనిసరిగా అందేలా చూడాలని, ఎస్సీ, ఎస్టీల నిధులు ఇతర పనులకు వాడినట్లయితే కమిషన్ తరపున చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి ల పనుల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఉపాధి హామీకి సంబంధించిన నిధుల వినియోగంలో తప్పనిసరిగా ఎస్సీ, ఎస్టీల కు చెందాల్సిన నిధులు వారికే వినియోగించాలని, మార్చి 31 లోగా ఉపాధి హామీ పనులకు సంబంధించిన పనులను వేగవంతం చేసి ఎస్సీ, ఎస్టీలు లబ్ధి పొందేలా చూడాలన్నారు. వివిధ శాఖలలో ఎస్సీ, ఎస్టీల ప్రమోషన్ల విషయంలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ తప్పనిసరిగా అమలు చేయాలని ఆయన ఆదేశించారు. సమావేశం ప్రారంభమైన వెంటనే జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ జిల్లాలో ఎస్సీ, ఎస్టీ లపై దాడులకు సంబంధించిన కేసుల వివరాలను కూలంకషంగా వివరించారు. జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ ఎస్సీ, ఎస్టీలపై దాడులకు సంబంధించిన వివరాలను తెలియజేసారు. జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి సంక్షేమ శాఖ ఇన్చార్జి అధికారి, పరిశ్రమల శాఖ మేనేజర్ కోటేశ్వరరావు జిల్లాలో ఎస్ సి విద్యార్థులకు అమలు చేస్తున్న ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ పాఠశాలలు, డైట్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలు, అంబేద్కర్ ఓవర్సీస్ పథకం, బెస్ట్ అవైలబుల్ పాఠశాలల పై వివరించగా, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి, గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్ గిరిజనులకు సంబంధించిన పాఠశాలలు, ప్రీ,పోస్ట్, మెట్రిక్ పాఠశాలలు, గిరిజన ఆశ్రమ పాఠశాలల విద్యార్థులకు,గిరిజనులకు అందిస్తున్న సంక్షేమ పథకాలపై తెలియజేశారు. రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు జిల్లా శంకర్ మాట్లాడుతూ జిల్లాలో 200 పైగా కులాంతర వివాహాలు జరిగాయని, కులాంతర వివాహం చేసుకున్న వారికి నిధులు కేటించాల్సి ఉందని, ఇటీవల ప్రణయ్ హత్య కేసులో వాదించిన అడ్వకేట్ దర్శనం నరసింహ కు శాశ్వతంగా గార్డును కేటాయించాలని, ఎస్సీ, ఎస్టీ జూనియర్ అడ్వకేట్ లకు ఉపకార వేతనాలు కల్పించాలని, మున్సిపల్ స్టాండింగ్ కమిటీలో ఎస్సీ, ఎస్టీల ప్రాతినిధ్యం ఉండేలా చూడాలని, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల విషయంలో బాధితులకు సరైన న్యాయం చేయాలని, దాడుల కేసులో నష్టపరిహారంతోపాటు, సరైన విచారణ జరిపించి శిక్ష పడేలా చూడాలని కోరారు. మరో సభ్యులు రాంబాబు నాయక్ మాట్లాడుతూ




ఎస్సీ, ఎస్టీలకు కేటాయిస్తున్న నిధులు దుర్వినియోగం కాకుండా చూడాలని, అలాగే ప్రమోషన్లలో రిజర్వేషన్ కచ్చితంగా అమలు చేయాలని కోరారు. ఈ సమావేశానికి హాజరైన దళిత సంఘాల ప్రతినిధులు శంకర్ మాట్లాడుతూ అంబేద్కర్ విద్యానిధి, హాస్టల్ లపై సమీక్ష నిర్వహించాలని, జిల్లాలో కుల దురహంకార హత్యలు పెరుగుతున్నాయని, ప్రతినెల సివిల్ రైట్స్ నిర్వహిస్తే ఖచ్చితంగా ఇవి తగ్గుతాయని, కులాంతర వివాహం చేసుకున్న వారికి ఔట్సోర్సింగ్ లో ఉద్యోగాలు కల్పించాలని కోరారు. దళిత సంఘం ప్రతినిధి నాగార్జున మాట్లాడుతూ అంబేద్కర్ భవనాల నిర్మాణం, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల సద్వినియోగం, ప్రమోషన్లలో ఆర్ ఓ ఆర్ అమలు, కులాంతర వివాహాలు చేసుకున్న వారికి ప్రోత్సాహకం, తదితర అంశాలపై మాట్లాడారు. లంబాడా హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు సక్రు నాయక్ మాట్లాడుతూ గిరిజనులకు ఉద్దేశించి ఏర్పాటు చేసిన వైటీసీ కేంద్రాలను పున ప్రారంభించాలని, హాస్టల్లో మెనూ తప్పనిసరిగా అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని, మాడానిధులు మంజూరు చేయాలని కోరారు. మరో ప్రతినిధి మహేందర్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీలకు ఔట్సోర్సింగ్ ఏజెన్సీల ఏర్పాటులో ప్రాతినిధ్యం కల్పించాలని, గురుకుల పాఠశాలల్లో మేను అమలు కావటం లేదని, తప్పనిసరిగా అమలు చేయాలని అన్నారు. ఈ సమావేశానికి ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు కుస్రం నీలాదేవి, ఇన్చార్జి డిఆర్ఓ అశోక్ రెడ్డి, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, దేవరకొండ ఎసిపి మౌనిక, ఆర్డీవోలు, డిఎస్పీలు, జిల్లా అధికారులు, ఎస్సీ ఎస్టీ కోర్టు అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్ సంబంధించిన అఖిల తదితరులు హాజరయ్యారు. అనంతరం ప్రణయ్ హత్య కేసులో వాదనలను వినిపించి దోషులకు పడేలా చేసిన అడ్వకేట్ దర్శనం నర్సింహను ఈ సందర్భంగా చైర్మన్, సభ్యులు, జిల్లా కలెక్టర్,ఎస్ పి లను సన్మానించారు.

# ఈ రెండు నిర్ణయాలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మ ధన్యమైంది

**ఏబిసిడి వర్గీకరణ, బీసీ కులగణన పై రేవంత్ రెడ్డి నిర్ణయం యావత్ దేశానికి దిక్సూచి**

**బీఆర్ఎస్ ప్రభుత్వంలో హత్యలు దౌర్జన్యాలు భూకబ్జాలు**

**ప్రజలు విసిగిపోయి పాసిస్టు పాలన దించారు**

**ఈనెల 16 న తుంగతుర్తిలో కాంగ్రెస్ కృతజ్ఞత సభ జయప్రదం చేయండి**

**ఎమ్మెల్యే మందుల సామేల్**

**తుంగతుర్తి, మార్చి 11, (ప్రజా జ్యోతి)**

ఎస్సీ వర్గీకరణ, బీసీ కులగణన నిర్ణయం తీసుకొని వాటికి శాసనసభలలో చట్టబద్ధత కల్పించడంతో ప్రజా నాయకుడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మ ధన్యమైందని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేసిన బీసీల కులగనన తో పాటు ఎస్సీ వర్గీకరణ చేసినందుకు ఈనెల 16న నియోజకవర్గ కేంద్రంలోని మార్కెట్ కమిటీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కృతజ్ఞత సభ నిర్వహిస్తున్నట్లు స్థానిక శాసనసభ్యులు మందుల సామేల్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని మార్కెట్ కమిటీ కార్యాలయంలో నిర్వహించిన నియోజకవర్గం స్థాయి కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు చెవిటి వెంకన్న యాదవ్ తో కలిసి పాల్గొని మాట్లాడారు. దేశంలో ఏ రాష్ట్రం చేయనటువంటి బీసీల కులగణన,ఎస్సీ లో ఏ బి సి డి వర్గీకరణ సీఎం రేవంత్ రెడ్డి పాలనలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం దేశానికి దిక్సూచి లాంటిదని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో హత్యలు,దౌర్జన్యాలు,భూకబ్జాలు. మోస పూరిత విధానాలు చేస్తూ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబించారని దుయ్యబట్టారు. దీంతో ప్రజలు విసిగిపోయి ఫాసిస్టు ప్రభుత్వాన్ని దించి ప్రజా ప్రభుత్వాలు ఎంచుకున్నారని అన్నారు. చేవెళ్ల,వరంగల్ డిక్లరేషన్ లో




భాగంగా ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ఉన్నామని అందులో భాగంగానే ఏబిసిడి లో వర్గీకరణ, కులగణన చేసి చూపించామని అన్నారు. దీని ప్రకారంగా ప్రభుత్వ ఉద్యోగాలలో ఎస్సీలో వర్గీకరణ ప్రకారం ఉద్యోగాలు కల్పిస్తామని అదేవిధంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కులగణన ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామన్నారు. ఎన్నికల ముందు వచ్చిన హామీ మేరకు రైతులకు రెండు లక్షల రుణమాఫీ. 200 యూనిట్ల ప్రతి ఇంటికి ఉచిత కరెంటు, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత రవాణా కల్పించామని అన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షను గుర్తించిన కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసి ఈ ప్రాంత ప్రజల కల నెరవేర్చిందని అన్నారు. తాను ఎమ్మెల్యేగా అయినప్పటి నుండి నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నానని అందులో భాగంగానే 1300 కోట్ల నిధులతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేపట్టానని అన్నారు. గత ఎన్నికల ముందు తుంగతుర్తిలో వంద పడకల ఆసుపత్రి మంజూరైతే తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన అనంతరం నిధులు కేటాయించి ఆసుపత్రి పనులు వేగవంతం చేస్తున్నట్లు తెలిపారు. కేతిరెడ్డి కాలువ మరమ్మతుల కోసం 13 కోట్లు నిధులు మంజూరు చేశానని అదేవిధంగా తిరుమలగిరి మండల కేంద్రంలో 200 కోట్ల తో ఇంటిగ్రేషన్ స్కూలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అంతకుముందు బీఆర్ఎస్ ప్రభుత్వం కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం బీసీల అభివృద్ధి కోసం ఏం చేసిందో చెప్పాలని ప్రశ్నించారు. ప్రజా భవన్ ను తాము అధికారంలోకి వచ్చిన తర్వాత వాటి ముందు ఉన్న వారి పేర్లను తొలగించి జ్యోతిరావు పూలే గా మార్చామని అదేవిధంగా కోటి లో ఉన్న మహిళా కాలేజ్ కి చాకలి ఐలమ్మ నామకరణం గా చేశామన్నారు. రాష్ట్రంలో ఉన్న సామాజిక రుగ్మతలను ప్రారదోలేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేస్తుందని అన్నారు. ఈ సమావేశానికి రాష్ట్ర మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి హాజరవుతున్నట్లు తెలిపారు. కృతజ్ఞత సభను జయప్రదం చేసేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డిసిఎంఎస్ డైరెక్టర్ గుడిపాటి సైదులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు,శాలిగౌరారం మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్సోజు చామంతి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుడిపాటి నరసయ్య, రేగటి రవి,నిర్మల, విమల, గుడిపాటి వెంకటరమణ,తుంగతుర్తి, తిరుమలగిరి, నాగారం. మద్దిరాల. నూతనకల్లు. మోత్కూరు,అడ్డ గూడూరు, శాలిగౌరారం మండలాల అధ్యక్షులు గోవర్ధన్,నరేష్, తొడుసు లింగయ్య, అవిలమల్లు, నాగం సుధాకర్ రెడ్డి, శంకర్ రెడ్డి,నరేష్,కాంగ్రెస్ నాయకులు కడియం పరమేశ్వర్. దాసరి శ్రీను, కలకోట్ల మల్లేష్, పాల్వాయి నాగరాజు,కొమ్ము జోహార్, చిరంజీవి,జ్యోతి, కాసర్ల గణేష్,తో పాటు వివిధ మండలాల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.